# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : శుక్రవారం 23 మే 2025

DIGITAL EDITION







## బుల్లెట్ దిగిందా.. లేదా?




ప్రజా గొంతుక డెస్క్ గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారు.మాటలు కాదు... బుల్లెట్ దిగిందా? లేదా? చూడాలి" అంటూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను సైతం అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లైన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు.

## స్వల్పంగా పెరిగిన కోవిడ్ కేసులు..




ప్రజా గొంతుక డెస్క్ కోవిడ్ దడ మొదలైంది. హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్‌లో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఇటు భారత్‌లోనూ ఒక మోస్తరుగా కేసులునమోదవుతున్నాయి.రాష్ట్రాల విషయానికొస్తే కేరళ, తమిళనాడు, మహారాష్ట్రలో అత్యధిక కేసులు రికార్డవుతున్నాయి. ఇప్పటివరకు కొత్త వైరస్ వేరియంట్లేవీ బయటపడకపోవడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు ఆరోగ్య నిపుణులు.భారత్ కోవిడ్ డాష్‌బోర్డ్‌లో మాత్రం వివిధ రాష్ట్రాలలో మొత్తం 257 కేసులు యాక్టివ్‌గా ఉన్నట్లు చూపారు. వీటిల్లో కేరళలో అత్యధికంగా 95 కేసులు, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 కేసులున్నాయి. కర్ణాటకలో 13 యాక్టివ్ కేసులు, పుదుచ్చేరిలో 10, గుజరాత్‌లో 7, రాజస్థాన్‌లో 2, సిక్కిం, హర్యానా, పశ్చిమ బెంగాల్‌లో ఒకటి చొప్పున నమోదయ్యాయి.

## ఏడాదిలోరూ.90,000 కోట్ల లాభార్జన

ప్రజా గొంతుక డెస్క్ అదానీ గ్రూప్ పోర్ట్ఫోలియో కంపెనీలు మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.90,000 కోట్ల ప్రీ-టాక్స్ లాభాన్ని నమోదు చేశాయని, 21 నెలల రుణ సేవలను కవర్ చేయడానికి నగదు నిల్వను కలిగి ఉన్నాయని పోర్ట్స్-టు-ఎనర్జీ సమ్మేళనం గురువారం తెలిపింది.వడ్డీ, పన్నులు, తరుగుదల, రుణ విమోచనకు ముందు ఆదాయాలు ఆరు ఏళ్లలో మూడు రెట్లు పెరిగాయి. 2018-19లో రూ.24,870 కోట్ల నుంచి 2024-25లో రూ.89,806 కోట్లకు (ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు) పెరిగింది.



## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి సమావేశంలో డిప్యూటీ సీఎం




ప్రజా గొంతుక డెస్క్ 2025-26 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. బ్యాంకింగ్ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటేనే ఆ సమాజం, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది.కాబట్టి బ్యాంకింగ్ రంగం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. సుమారు ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి పథకం ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం తీసుకొచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి 6,250 కోట్ల రూపాయలు సబ్సిడీ రూపేనా ఇస్తుంది.చదువుకొని ప్రజ్ఞ పాటవాలు మేధస్సు కలిగిన యువతను ఖాళీగా వదిలేస్తే సమాజానికి మంచిది కాదు. అందుకని వారిని ఉత్పత్తి రంగంలోకి తీసుకువచ్చి రాష్ట్ర జిడిపి పెరిగే విధంగా ఈ పథకం రూపకల్పన చేశాం.జూన్ రెండున ఐదు లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం సాంక్షన్ లెటర్లు పంపిణీ చేస్తున్నాం. నిర్దేశించుకున్న ఈ లక్ష్యాన్ని అనుకున్న సమయంలోగా చేరుకోవడానికి బ్యాంకర్లు తగిన తోడ్పాటు అందించాలి. అన్ని బ్యాంకుల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని ముందుకు తీసుకువెళ్లాలి

## పేదలకు 48 గంటల్లో రుణాల మంజూరు..

### స్త్రీనిధి మొబైల్ యాప్ లాంచ్..!




ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేద మహిళల జీవితాల్లో అభివృద్ధిని తీసుకొచ్చే దిశగా ఒక కీలక అడుగు పడింది. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్త్రీనిధి, యూనియన్ బ్యాంక్ సంయుక్తంగా రూపొందించిన స్త్రీనిధి మొబైల్ యాప్ ను లాంచ్ చేశారు. పేదరిక నిర్మూలనలో భాగంగా నిజమైన పేద కుటుంబాలకు 48 గంటల్లో రుణాలు అందించేందుకు మొబైల్ టెక్నాలజీ, బయోమెట్రిక్ ధృవీకరణ ఆధారంగా పనిచేసే ఈ యాప్ ద్వారా ప్రణాళికలు రూపొందించాం అని తెలిపారు. గత ఆరు నెలలుగా సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) చేసిన కృషి ఫలితమే ఈ యాప్ అని ఆయన పేర్కొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరద

ప్రజా గొంతుక డెస్క్ తెలుగు రాష్ట్రాలపై ఏర్పడిన ద్రోణి ప్రభావంతో గత మూడు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలుపొంగిపోర్లుతున్నాయి.సుంకేసుల డ్యామ్కు భారీ వరద వచ్చి చేరడంతో అప్రమత్తమైన అధికారులు నిన్న సాయంత్రం 4 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో ఈ నీరు కృష్ణానదిలోకి ప్రవేశించడంతో.. శ్రీశైలం జలాశయానికి స్వల్పంగా వరద ప్రారంభం అయింది.. దీనికి తోడు కృష్ణ నది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో శ్రీశైలానికి వరద కొనసాగుతోంది. ప్రస్తుతం 21,666 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తున్నట్లు అధికారులు తెలిపారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం ప్రస్తుత నీటిమట్టం 816.70 అడుగులకు చేరింది



## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

### చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 22:మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొంతాన్ పల్లి గ్రామంలో కుల్ల యాదయ్య కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజాసేవకుడు,ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి తన సొంత నిధులనుండి 5000 వేల రూపాయలను మృతి చెందిన కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జంగం దేవలింగం, జంగం భూమలింగం,కుల్ల వెంకటేష్, కుల్ల శ్యామ్ ,కుల్ల కుమార్,కుల్ల కర్ణాకర్ ,బ్యాగరి నాగరాజు, బ్యాగరీ లక్ష్మణ్, కుల్ల అనిల్ ,కుల్ల బాలకృష్ణ, కాలకంటి నర్సింలు,కుల్ల అరుణ్ మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## న్యూ సన్షైన్ డ్రైక్లీనింగ్ షాప్ ను ప్రారంభోత్సవం





ప్రజా గొంతుక మే 22 డివిజన్ ప్రతినిధి సిరం దాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన న్యూ సన్షైన్ డ్రైక్లీనింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, షాప్ ను ప్రారంభించి,షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్అనంతరం ఎమ్మెల్యే షాప్ యజమాని శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,మాజీ ఎంపీపీలు ఏడ్పుల గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,నాయకులు మాల్ రెడ్డి రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, యువ నాయకులు మెద సైదులు, సుభాష్ నాయక్,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాదరి భాగ్యరెడ్డి వర్మ సేవలు చిరస్మరణీయం

ప్రజా గొంతుక కూకట్ పల్లిగ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజనసంగం (ఏఐఏవైయస్ ) అధ్యక్షులు కర్క నాగరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ మాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి ని మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ గూడ్స్ షెడ్ రోడ్ అంబేద్కర్ స్టేట్యూ వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య విచ్చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.


అనంతరం వారు మాట్లాడుతూ... వర్మ దళితసమాజానికి చేసిన సేవలగురించి కొనియాడారు.దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ మే 22, 1888న జన్మించారు.సంఘసంస్కర్త,ఆది ఆంధ్ర సభ స్థాపకుడు 1906-1933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడన్నారని జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడన్నారు. ఆదిహిందూ సర్వీసెస్ సంస్థను స్థాపించి దాని ద్వారా బాల్య వివాహాలు,దేవాదాసి,జోగిని, మాతంగి, బేసివిని, తదితర సాంఘీక మూఢచారాల పై మద్యపానం, మూఢనమ్మకాల పై నిజాం నవాబులు, బ్రిటిష్ వారితో అలుపెరుగనిపోరాటం చేసి వాటిని రూపు మాపడంలో విజయం సాధించారన్నారు.

బాలికల కోసం చాదర్ ఘాట్ లో 26 బాలికల ఉన్నతల పాఠశాలలను స్థాపించారని వారి సేవలను గుర్తించి నిజాం ప్రభుత్వం 26 పాఠశాలల లో తెలుగు భాషను ప్రవేశపెట్టారన్నారు. లండన్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి భారత దేశం తరుపున దళితుల సమస్యల పై మాట్లాడే అర్హత బాబాసాహెబ్ అంబేద్కర్ అని ప్రకటించారు.

తెలంగాణా ప్రభుత్వం వారి జీవిత చరిత్రని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని, ట్యాంక్ బండ్ వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.


ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు కర్క పెంటయ్య,అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క స్వామి,కర్క డాకయ్య,, శివరాజ్,జగన్,పాషా,గురజాల రమేష్,కర్క మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళిరోజు శుభాకాంక్షలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపెళ్ళి అనే బంధం జీవితం అనే భవనానికి పునాది లాంటిది..స్వచ్ఛమైన ప్రేమ కలిగిన మనసులు కలిసినప్పుడే బంధం అనే భవనం దృఢంగ ఉంటుంది..భాద్యత గల భర్త ఉన్నపుడేభారంగా భావించని భార్య ఉంటుంది.. సముద్రం అంత ప్రేమకుచిన్న చిన్న గొడవలు అలలు లాంటివి వస్తుంటాయి పోతుంటాయి.. సంసారం అనే మహా వృక్షానికి భార్య భర్త ల ప్రేమ ఎప్పుడూ చిగురిస్తూనే ఉండాలి..చిగురించే ప్రేమ ఉన్నంతకాలంచెట్టులాంటి సంసారం మోడుబారిపోదు..భార్య భర్త ల ప్రేమ అత్యంత విలువైనది.. ప్రేమను పంచి ప్రేమ ను పెంచుకోవడానికి పెళ్ళి రోజులు వస్తువుంటాయి ఆ పెళ్లిరోజును అత్యంత పవిత్రం గా జరుపుకుంటేనే జీవితం ఆనందంగా ఆహ్లాదంగా ముందుకు వెళుతుంది అని తంగెళ్ళపల్లి శంకరా చారి కవి, రచయిత వివరించడం జరిగింది...!ఈరోజు పెళ్ళి రోజు జరుపుకుంటున్నప్రముఖ కవిగా గుర్తింపు పొందిన జాతీయ స్థాయి అవార్డు గ్రహీత తంగెళ్ళ పల్లి శంకరాచారిగార్కి వారి సతీమని దేవికకు హృదయ పూర్వక పెళ్ళిరోజు శుభాకాంక్షలు.

## 2 లక్ష 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అందజేసిన ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్



ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండల పరిధిలోని విఠలాపురం గ్రామానికి చెందిన ఈ. శ్వేత తండ్రి కృష్ణయ్య గౌడ్ కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2 లక్షల 50వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ గారి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి లక్ష్మీనారాయణమ్మ




ప్రజా గొంతుక న్యూస్ మే 22 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సుజాతనగర్ )రాబోయే వానాకాలానికి రైతులను సన్నద్ధం చేసే దిశగా కృషి విజ్ఞాన కేంద్రం( కెవికె) శాస్త్రవేత్తల బృందం 2025 మే 22 గురువారం సుజాతనగర్ మండలంలోని పాత అంజనాపురంలో పర్యటించి, 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మి నారాయణమ్మ మాట్లాడుతూ పంట పొలాల్లో యూరియా వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు. అవసరం మేరకు రసాయనిక ఎరువులు వాడుకుంటూ సాగు ఖర్చును తగ్గించుకోవాలని, తద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె నొక్కి చెప్పారు. ప్రస్తుతం కురుస్తున్న తొలకరి వర్షాలను సద్వినియోగం చేసుకొని, రైతులు లోతు దుక్కులు చేసుకోవడం ద్వారా తదుపరి పంటకాలంలో వచ్చే పురుగులు, తెగుళ్ళ ఉధృతిని గణనీయంగా తగ్గించుకోవచ్చని ఆమె తెలియజేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ, వ్యవసాయ అధికారిణి నర్మద, ఉద్యాన అధికారిణి స్రవంతి, విస్తరణ అధికారి నరసింహారావు, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 108 మంది రైతు సోదరులు, సోదరమణులు హాజరై, శాస్త్రవేత్తల సూచనలను శ్రద్ధగా విన్నారు.



## అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

వరంగల్ జిల్లా : చెన్నారావు పేట మండలం ( ప్రజా గొంతుక న్యూస్ ), 22 మే 2025.
రాష్ట్ర ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని, గురువారం నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి కార్యక్రమాల్లో భరత్ సింహారెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో వెంకటేశ్వర కాలనీ,ఎం.ఎన్ రెడ్డి నగర్ (హనుమాన్ టెంపుల్), ప్రసూన నగర్,కుత్బుల్లాపూర్ గ్రామం ల లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని పలు ఆలయలలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, సందీప్ గౌడ్, మహేష్ గౌడ్, మహేష్, శ్రవణ్, ఈశ్వర్, శివ, వరుణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన వారి పార్దివ దేహాలకు పూలమాల వేసి,నివాళులర్పించిన బాసు హనుమంతు నాయుడు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (మల్దకల్) మల్దకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన టి.భాస్కర్ ఆయన భార్య పవిత్ర,అభిరామ్,జ్యోష్న కర్ణాటక రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వెంటనే విషయం తెలుసుకొని గద్వాల పట్టణంలోని బీసీ కాలనీ లో వారి స్వగృహానికి వెళ్లి, వారి పార్థివ దేహాలకు పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,కోటేష్,గంజిపేట రాజు,శ్రీరాములు,కామేష్ మరియు తదితరులు ఉన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ గురువారం రోజున చోటుప్పల్ పట్నం హనుమన్నగర్ లోగల ఆంజనేయ స్వామి దేవాలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారి కి హభిషకాం పూజ కార్యక్రమం నిర్వహించిడం జరిగింది ఈ కార్యక్రమంలో కామిశెట్టి శైలజ భాస్కర్ భీమిడి మోహన్ రెడ్డి గుర్రం వెంకటేష్ కాసోజు గోవర్ధన చారి కంచర్ల గోవర్ధన్ రెడ్డి నాంపల్లి అంజయ్య కాసోజి యాదయ్య చారి కాసోజి లింగాచారి నరసింహ చారి కాసోజి నరసింహ చారి పబ్బు రవీందర్ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి మెట్టు రామచంద్రారెడ్డి ఎల్లంకి ఎల్లయ్య చప్పిడి పాప రెడ్డి పన్నాల వెంకటరెడ్డి కాసోజీ నారాయణ బొజ్జ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ గురువారం రోజున శివ భక్తి మార్కండేయ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు ఇటి కార్యక్రమానికి దేవాలయ కమిటీ అధ్యక్షులు మరియు కార్యవర్గం ధర్మకర్తల మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు ప్రసాదం నైవేద్యము శ్రీమతి గోషికి లలిత చంద్ర భూషణం వారి కుటుంబ సభ్యులు ఆంజనేయ స్వామికి స్టీల్ రీలింగ్ దాత పోలోజు శ్రీను శ్రావణి దంపతులకు శాలువాతో సత్కరించడం జరిగింది ఇటి కార్యక్రమానికి కమిటీ సభ్యులు గంజి వెంకటేశం వనం హరికృష్ణ బడుగు నరసింహ బడుగు శ్రీరాములు గోశిక అంజయ్య వనం ధనుంజయ గరం పాండురంగ గోశిక పురుషోత్తం గోశిక బాల నరసింహ బడుగు బాలరాజు గోశిక సుధాకర్ గోషిక వెంకటలక్ష్మి గోశిక భాస్కర్ వనం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టులో పకడ్బంది ఏర్పాట్లు.



ప్రజా గొంతుక/మల్యాల పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అదికారులంతా సమన్వయంతో పనిచేయాలి..ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.ఆధ్యాత్మికత వెల్లువిరియాలి.ప్రశాంతంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు సాగేలా సహకరించాలి.హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా కొండగట్టులో ఏర్పాట్ల పర్యవేక్షణ..భక్తుల రద్దీ..ఏర్పాట్ల విషయంలో అధికారులకు కీలక సూచనలు..అర్ధరాత్రి వరకు కొండగట్టు లోనే జిల్లా కలెక్టర్..ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి



దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. కొండగట్టు అంజనేయ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట్ కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమన్ జయంతినీ పురస్కరించుకొని బుధవారం అర్ధరాత్రి వరకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షించారు.ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల భారీ రద్దీ నేపథ్యంలో, వారికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్వయంగా ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసేందుకు అన్ని ఏర్పాట్లను సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.భక్తుల రద్దీతో నేపథ్యంలో అర్ధరాత్రి వరకు కలెక్టర్ అక్కడే ఉండి ఏర్పాట్లను తనిఖీ చేశారు. తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఎప్పటికప్పుడు త్వర త్వరగా వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.. పోలీస్ అధికారులు సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కొండగట్టుకు వచ్చే



భక్తులకు ఆధ్యాత్మికత వెల్లువిరిసేలా స్వామివారి దర్శనం..సకల సౌకర్యాలు కల్పించాలని అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భక్తుల సౌకర్యార్థం కోనేరులోని నీటిని ప్రతి మూడు గంటలకు ఒకసారి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. కొండగట్టులో అద్భుతంగా స్వామివారి దర్శనం జరిగిందనే అనుభూతి భక్తుల్లో కలిగించాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఆలయంలో భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా హనుమాన్ పెద్ద జయంతి భక్తులు అత్యంత వైభవంగా జరుపుకునేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అందుకోసం అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చూడాలని, ఇందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది కలిసికట్టుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ డీఎస్పీ దుర్శేటి రఘు చందర్ మరియు డిపిఓ మదన్ మోహన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజ కార్యక్రమంలో

## పాల్గొన్న మాజీమున్సిపల్‌చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హనుమాన్ జయంతి సందర్భంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14,వ వార్డులో ఉన్నటువంటి శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామివారికి అభిషేకం,ఆకు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారితో పాటు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొన్నారు పట్టణ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, బత్తుల విప్లవ్, గుడి అధ్యక్షుడు సంధగల్ల నాగరాజు, ఉడుగు రమేష్, శ్యామకూర యాదయ్య, డైరక్టర్ పబ్బు శ్రీకాంత్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సమైక్య కొత్త

## పాలకవర్గం ఎన్నిక.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 22:మెదక్ జిల్లా. శివంపేట మండల మహిళా సమాఖ్య లో కొత్త పాలకవర్గం సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ సార్ సమక్షంలో పాలకవర్గం ఎన్నుకోవడం జరిగింది ఏపీఎం, సీసీ, కంప్యూటర్ ఓపెన్, అకౌంట్ మరియు గ్రామ సంఘ కొత్త అధ్యక్షులు లు పాల్గొనడం జరిగింది. 1.మండల సమాఖ్య అధ్యక్షులు గా సువ్వా జ్యోతి అల్లీపూర్2 కార్యదర్శి గా కుమ్మరి మల్లేశ్వరి చండి3 కోశాధికారి గా బేరి లావణ్య పెద్దగోటిముక్ల గ్రామ తదితరులు పాల్గొన్నారు.



## భాగ్య రెడ్డి వర్మ ఆశయ సాధన

## కోసం ప్రతి ఒక్కరూ కృషి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక):గురువారం కలెక్టరేట్ ఆవరణంలో భాగ్యరెడ్డివర్మ జయంతిని పుర స్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతోనే అభి వృద్ధి సాధ్యమని గుర్తించి సమాజం లో అసమానతలను తొలగించిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని అన్నారు. ఆయన దళితుల విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసి,వారిలో ఆత్మవిశ్వాసం పెరగా లనే లక్ష్యంతో పనిచేశారని అన్నారు.దళిత బాలికల కోసం పాఠశాలలు స్థాపించి వారికి మంచి భవిష్యత్ మార్గం చూపారని తెలిపారు. అస్పృశ్యత,దేవదాసి వంటి అన్యాయాలను ఎదురించి, సమాజంలో మంచి మార్పు తేవాలని ఎంతగానో కృషి చేశారని చెప్పారు.ఈ తరం యువత భాగ్యరెడ్డి వర్మ చూపిన మార్గాన్ని అనుసరించి,సమాజ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థంగా చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాస రావు,ఎ.ఓ నరేందర్,బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నాటు సార పట్టివేత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించుచుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా రావడం గమనించి, అతనిని ఆపి తనిఖీ చేయగా, అతని వద్ద (08) లీటర్ల నాటు సారా పట్టుబడినది. అతనిని విచారించగా, అతని పేరు భూక్య రామారావు అని,అతను పినపాక మండలం దుగినేపల్లి గ్రామస్తుడని తెలిపారు. అతనిని అదుపులోకి తీసుకొని, నాటు సారా, తాగి ద్విచక్ర వాహనం ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయబడినది. మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చేసినా, విక్రయించినా మరియు నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక అమ్మినా, సరఫరా చేసినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రాజిరెడ్డి తెలిపారు. కావున ఎవరు చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు శ్రీను, ఆంజనేయులు, సతీష్ మరియు ప్రసన్న కుమార్ లు పాల్గొన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి

## జన్మదిన వారోత్సవాల సందర్భంగా,

2025 బుక్ ను ప్రారంభించిన మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్ కేశవ్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లామెగాస్టార్ చిరంజీవి జన్మదిన పురస్కరించుకొని చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు బోయ జమ్మన్న ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ తన కార్యాలయంలో మెగాస్టార్ జన్మదిన వారోత్సవాలు సందర్భంగా 2025 బుక్ ను ప్రారంభించారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా వివిధ రకాల కాంపిటీషన్స్ వివిధ రకాల కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జమ్మన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల అఖిల భారత చిరంజీవి ప్రెసిడెంట్ బోయే జమ్మన్న, వైస్ ప్రెసిడెంట్ రఘు, సీనియర్ చిరంజీవి ఫ్యాన్స్ జాంగిర్, ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సిద్దు తదితరులు ఉన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఎల్లం దొడ్డి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ధ్వజస్తంభ, బొడ్రాయి గోపుర ప్రతిష్టలు ఘనంగా





నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన చారి మల్దకల్ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్ట లో 31 అడుగుల ధ్వజస్తంభాన్ని, అష్టదిగ్బంధ బొడ్రాయి, 25 ఫీట్ల శిలా గోపురం శిఖరం ప్రతిష్టలు జరిగాయి. ఈ సందర్భంగా హెూమాలు, ప్రాణ ప్రతిష్టలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వేద పండితు ప్రాణేష్, సుధా పండితులు శశాంక, టీవీ ప్రసాద్, శివకుమార్, వెంకోబారావు, శ్రవణ్, గురు రాజా చారి లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు

## దివ్యాంగులకు మొదటిప్రధాన్యత






జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక): రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ పరంగా ఇందిరమ్మ పథకంలో ఇందిరమ్మ ఇల్లు దివ్యాంగులకు ఇవ్వాల్సిందే అని గట్టు మండల సంఘం సభ్యుడు తుమ్మల చెరువు శివరాజ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## జూన్ 3 నుంచి అయోధ్యలో

## 'ప్రాణ ప్రతిష్ఠ' మహెూత్సవం...

జోగులాంబ గద్వాల అయోధ్య రామమందిరం నిర్మాణం జూన్ 5 నాటికి ముగుస్తుందని శ్రీ రామ్ జన్మభూమి నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. ఈ నేపథ్యంలో జూన్ 3 నుంచి 5వ తేదీ వరకు ఆలయంలో రామర్బార్ 'ప్రాణప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు.





## ఈటెల రాజేందర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 22 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మాందారిపేట స్టేజి వద్ద కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్తున్న బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ ను బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయరాకుల మొగిలి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ రవికిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజ్, శాయంపేట మాజీ ఉపసర్పంచ్ కోడెపాక స్వరూప, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు,యువ మోర్చా జిల్లా కార్యదర్శి లాడే శివ, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, మోత్కూరి సత్యనారాయణ,మామిడి విజయ్, భూతం తిరుపతి, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, కొప్పుల పెద్దమ్మతల్లి గుడి చైర్మన్, మూడేళ్ల పైడి, ముదిరాజ్ కుల పెద్దమనిషి దేవు పైడి, తేనేటి రామకృష్ణ, కుక్కల మహేష్, పోల్ మహేందర్, కుక్కల రమేషు, నిమ్మల రాజకుమార్, ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు భాషని నవీన్, కన్నెబోయిన రమేష్, మంద మధు, బత్తుల రాజేష్, చెక్క దినేష్, నూనె వెంకటేష్, యువమోర్చా నాయకులు మూడేళ్ల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 22:

శ్రీ కొత్త సురేందర్ మరియు శ్రీమతి ఉమారాణి కామ్రేడ్ లక్ష్మీనర్సయ్య కుమార్తె శ్రీనివాస్ గౌడ్ గారి సోదరికి శ్రీ గురు పీఠం ట్రస్ట్ తరఫున గౌరవ సభ్యులు శ్రీ జిన్నారం పెద్దగౌని శ్రీనివాస్ గౌడ్ మరియు శ్రీ రాజ్యం బిక్షపతి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట ఆహ్వాన పత్రికను అందజేసి ప్రాణ ప్రతిష్టా కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడం అయినది.



శ్రీ సురేందర్ మరియు శ్రీమతి ఉమారాణి గారు స్పందిస్తూ మన కుటుంబం తరఫున శివకుమార్ ఇంత గొప్ప అద్భుతమైన దేవాలయాలను నిర్మించడం చాలా సంతోషకరం, హర్షించదగిన విషయం మా వంతుగా సముచిత విరాళాన్ని అందజేస్తామని ప్రకటించారు. శ్రీ సురేందర్ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో సకల సౌభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవనం గడపాలని ఆ దత్తాత్రేయ మహా స్వామి పరంపర గురువుల ఆశీస్సులు వారిపై ఎల్లవేళలా వర్షించాలని శ్రీ గురు పీఠం ట్రస్ట్ గూడూరు సభ్యులు ప్రార్థిస్తున్నారు. శ్రీ సురేందర్ దంపతులను శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ గారు అభినందిస్తూ ఆశీర్వదించారు, మరియు విరాళాన్ని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.




## తెలుగు భాష ఔన్నత్యం గొప్పది...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక):

దేశ భాషలందు తెలుగు లెస్స అనే విధంగా తెలుగు భాష ఔన్నత్యం ఎంతో గొప్పదని రిటైర్డ్ తెలుగు పండిట్ రామ్మోహన్ రావు అన్నారు. గురువారం గద్వాల పట్టణంలోని శారద హైస్కూల్లో జరుగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణ శిబిరంలో తెలుగు భాష పట్ల రామ్మోహన్ రావు హాజరై ఉపాధ్యాయులకు తెలుగు భాష గురించి వివరించారు. మాతృభాష అయిన తెలుగు మరువరాదని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగు బోధన పట్ల ఆసక్తి కలిగేలా బోధించాలన్నారు. అనంతరం రామ్మోహన్రావును కోర్సు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీలు, ఉపాధ్యా యులు ఘనంగా సన్మానించారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రంలో అవకతవకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మే 22:




మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్ల తూకం ఎక్కువ జోకడం జరుగుతుంది. గ్రామ ఐకెపి శివ భర్త అయినా బోళ్ల సదానందం చంద్రకళ పేరు పైన రాసుకోవడం జరుగుతుంది. బాధిత రైతులు పేర్లు ఒగ్గ సురేష్, పింజర్ల మహేష్ పెంజర్ల శ్రీనివాస్,ఎండి ఖాదర్ బాషా, ఎర్ర పోచయ్య,అగ్రహారం నరసింహ, ఉప్పునూతల మహేష్, దినకర్ రెడ్డి, పింజెర్ల మహేష్ మమత వీళ్ళు చేసిన బండిలో ఎక్కువ రావడం జరుగుతుంది. వీళ్ళు అడగగా 930 కిలోలకు డబ్బులు కట్టి ఇవ్వడం జరిగింది. కావున గ్రామ రైతులు పెద్దలు ఐకెపి సెంటర్ల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నత అధికారులు ధాన్యం కొనుగోలులో అవకతవకలు చేసిన సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుచున్న గుండ్లపల్లి గ్రామ రైతులు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతన్నలు కోరుచున్నారు.



## మృతుని కుటుంబ సభ్యులనపరామర్శించిన...

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

ప్రజా గొంతుక న్యూస్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని అల్వాలపాడు గ్రామ మాజీ ఎంపిటిసి దుబ్బన్న మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియో జకవర్గ ఇంచార్జీ సరితమ్మవారి స్వగృ హన్నికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి, వారికుటుంబసభ్యులనుపరామర్శించారువీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, పాతపాలెం ఆనంద్ గౌడ్,ఆనంద్, సి.కే.రంగన్న,సుదర్శన్,భీసన్న,కర్రెప్ప,పవన్ తదితరులు ఉన్నారు.



## భయం ముంగిటిలో లడక బజార్ నివాసితులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

కొద్ది పాటి వర్షానికే నీటమునుగుతున్న నివాసాలురాత్రి కురిసిన వర్షానికి మేల్కొని నిద్ర లేక క్షణం క్షణం భయంతో గడిపిన లడకబజార్ నివాసులుమధిర పట్టణంలోని లడక బజార్ 17 18 డివిజన్లో కొద్దిపాటి వర్షానికి ఇల్లు జలమయం అవుతున్నాయి వరద నీటిని తరలించే ప్రధాన కాలువ ఆక్రమణలతో పూడికలతో నిండిపోవడం వలన వర్షం నీరు వెళ్లే దారి లేక నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించి ఇళ్లను జలమయం చేస్తున్నాయి ఇంకా వర్షాకాలం ప్రారంభంలోనే ఇలా జలమయం అవుతూ ఉంటే రేపు వర్షాకాలంలో పరిస్థితి ఏమిటి అని ప్రజలు భయపడుతున్నారు. భట్టి విక్రమార్క కి మాకు అండర్ గ్రౌండ్ డ్రైన్ లేకపోయినా పర్వాలేదు కానీ వరద నీరు పోవడానికి ప్రధాన కాలువని బాగు చేసి నీరు వెళ్ళే విధంగా చేయాలని వేడుకుంటున్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొత్తగా నిర్మించిన మూడో లైన్ అండర్ బ్రిడ్జి వద్ద నీళ్లు వెళ్ళటానికి సరైన కల్వర్టర్లు లేక ఇండ్ల లోని కి వర్షపు నీరు చేరి జలమయం అవుతున్నాయి దయచేసి మధిర స్థానిక శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క మున్సిపాలిటీ కమిషనర్ మా లడక్ బజార్ ప్రజల బాధను ఆలకించి వరద నీరు పోయే ప్రధాన కాలువ పూడికను తీయించి కలవర్టర్లు నిర్మించగలరని మధిర పట్టణం 17 18 డివిజన్ నివాసితులు కోరుచున్నారు.




## నేటి తరం కమ్యూనిస్టులకు మందడపు నాగేశ్వరరావు ఆదర్శం

### నాగేశ్వరావు వర్ధంతి సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్..

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

పేద ప్రజల కష్టాలు గుర్తించి వారి పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించటం ద్వారా మందడపు నాగేశ్వరావు జననేతగా ఖ్యాతిపొందారని అయన అందించిన నిస్వార్థ సేవల ఫలితంగానే మధిర పరిసర ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీ బలమైన పునాదులు ఏర్పడ్డాయని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మండల పరిధి మల్లవరం గ్రామంలో మాజీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మల్లవరం మాజీ ఎంపిటిసి మందడపు నాగేశ్వరరావు నాలుగోవ వర్ధంతి మల్లవరం సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగింది.తొలుత సిపిఐ నాయకులు బీసీ కాలనీ మల్లవరం సర్కిల్లో ఉన్న మందడపు నాగేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మడుపల్లి లక్ష్మణ్ సట్టు అశోక్ అధ్యక్షత జరిగిన సభలో దండి సురేష్ మాట్లాడారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా మల్లవరం ఎంపీటీసీగా నాగేశ్వరరావు యెనలేని సేవలందించారని పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం శ్రమించారన్నారు.అనునిత్యం పేదల అభ్యున్నతి సంక్షేమం కోసం పరితపించేవాడని,ఆయనను ఆదర్శనంగా తీసుకొని ఈ ప్రాంతంలో అనేక మంది కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై ప్రజాసేవకు అంకితమై నాయకులుగా ఎదిగారన్నారు.ప్రజలను,యువ కమ్యూనిస్టులను చైతన్యవంతం చేసి ప్రశ్నించే తత్వం నేర్పించారని ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను నాగేశ్వరరావు మరింత పెంచారన్నారు.ఈ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు మందడపు నాగేశ్వరరావు సతీమణి రాణి సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు సిపిఐ జిల్లా నాయకులు ఎంఏ రహీం మచ్చ వెంకటేశ్వరరావు జల్లా బ్రహ్మం సిపిఐ మల్లవరం గ్రామ శాఖ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల సీజన్ ప్రారంభమైంది. రుణమాఫీ రైతు భరోసా ఎక్కడ?

### నున్న నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయి రైతులు విత్తనాలు దుక్కులు దున్నేందుకు ప్రభుత్వం ఇస్తానన్న రుణమాఫీ రైతు భరోసా? ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ఇంకెప్పుడు అమలు చేస్తారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రశ్నించారు. సిపిఎం పార్టీ మధిర నియోజకవర్గ సమావేశం శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా డబ్బులు లేవంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం చాలా దురదృష్టకరమని అన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి డబ్బులు లేవనడం ఇతర రంగాలకు డబ్బులు మళ్ళించడం ఖర్చు చేయడం ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రి తమ ఖర్చులు తగ్గించుకున్నారా? ఆడంబరాలు ప్రభుత్వ అనవసర ఖర్చులు తగ్గించలేదు కాబట్టి రైతుల, కూలీలకు ఇచ్చిన హామీలను తక్షణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కూలీలకు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దొండపాటి నాగేశ్వరరావు మందా సైదులు బట్టు పురుషోత్తం కిలారి సురేష్ రాచబంటి రాము పాపినేని రామనసయ్య తదితరులు హాజరయ్యారు.



## మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఎర్రుపాలెం మండలం మామునూరు వాస్తవ్యులు మారాబత్తుల పురుషోత్తం ప్రేమమ్మ చిన్న కుమారుడు సంజయ్ కుమార్ (బీటెక్) పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదానము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్నవితరణ చేసినారు.

సంజయ్ కుమార్ నీకు పుట్టినరోజు శుభాకాంక్షలు నీవు ఇలాంటి పుట్టినరోజు జరుపుకోవాలని కోరుకుంటూ నీవు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటూ ఇంకా ఉన్నత చదువులు చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము పురుషోత్తం ప్రేమమ్మ మీ చిన్న కుమారుడు చిన్ను సంజయ్ కుమార్ పుట్టినరోజును మానసిక దివ్యంగా పిల్లలతో పంచుకోవాలని వారికి అన్న వితరణ చేసేందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం మధిర.



## పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పంచముఖ హనుమాన్ ఆలయంలోమండలపూజ

ప్రజాగొంతుక న్యూస్/ రాయికల్

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రతిష్ఠించిన పంచముఖ హనుమాన్ ఆలయంలో మండల పూజ కార్యక్రమం హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామ ప్రజలు , మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ఈ రోజుతో పంచముఖ హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్టించి 41 వ రోజు అయినందున హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల పూజ కార్యక్రమం మరియు అన్నవితరణ చేయడం జరిగింది. ఇంటి కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెట్లపెల్లి రాజు, బుర్ర రమేష్ గౌడ్, చిట్యాల గంగాధర్, బద్ది శ్రీధర్,ఆకుల వినోద్,కొండవేని శేఖర్, కెల్లేటి సందీప్,రాకేష్ , మాజీ ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎన్ఎస్ఆర్ చైర్మన్ సంపత్ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 22 :



భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో మల్యాల సదయ్య ఇల్లు బుధవారం రాత్రి 12:00 గంటల సమయంలో సదయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎస్ఆర్ సంస్థ చైర్మన్ సంపత్ రావు తిరుమలగిరి గ్రామానికి చేరుకొని మల్యాల సదయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కిష్టయ్య, కోటించ చైర్మన్ ముల్కనూరి బిక్షపతి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల బిక్షపతి, మైస బిక్షపతి, వానరాశి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ )

, 22 మే 2025. ఈరోజు చెన్నారావుపేట మండల పాపయ్య పేట గ్రామంలో లిలి మజ్జిగ వసంత రాంబాబు. గార్ల దంపతుల కుమారుడు వివేక్-వర్ష. గార్ల రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు. .ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి. మాజీ ఎంపీపీ వీరారెడ్డి. మాజీ సర్పంచ్ సిద్ధ బోయిన రమేష్. మాజీ సర్పంచ్ తప్పట్ల రమేష్. నెక్కొండ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య. నెక్కొండ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్. చెన్నారావుపేట యూత్ అధ్యక్షుడు బండి హరీష్. చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మోహన్. బొంత శీను. చెన్నారావుపేట మైనార్టీ అధ్యక్షుడు అమీర్. పాపయ్యపేట గ్రామ అధ్యక్షుడు కంచ ప్రభాకర్. శంకరం తండా మాజీ సర్పంచ్ బద్రు. భూక్యరాజు. మండల రవి. శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్,(మే22) సూర్యాపేట :

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ భక్తాంజనేయ స్వామివారి దేవాలయం వద్ద వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ 104ఏ రీజియన్-6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ దివ్యఝాన్సీ, భానుపురి సేవా బృందం సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు పానకం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీ గుమ్మడివెల్లి శ్యాంసుందర్, ఆర్ఎస్ యామా సంతోష్, భానుపురి సేవా బృందం శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి మండల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం కేంద్రంలోని ఎమ్మార్వో గా పనిచేస్తున్న పూర్ణ చందర్రావు ని మహబూబాద జిల్లాకు ట్రాన్ఫర్ చేయగా కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో ఏవోగా పనిచేసిన రమాదేవి ని బోనకల్ మండల కేంద్రంలో ఎమ్మార్వో గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. బోనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకముగా ఎమ్మార్వో ని కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగు జానేసు మర్రి ప్రేమ్ కుమార్ ఎస్ కే నబి సాహెబ్ మంద నాగరాజు ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్.కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## బక్రీదు సందర్భంగా అక్రమ ఆవుల రవాణా నివారణ.. తనిఖీలు..!

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మండల కేంద్రమైన రాజోలి శివారులోని సుంకేసుల డ్యాం దగ్గర, ఉన్నతా ధికారుల ఆదేశానుసారం పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో....బక్రీద్ పండుగకు ఆవులు అక్రమంగా రవాణా కాకుండా గురువారం నుండి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వి ఎల్ ఓ వరప్రసాద్ విధులకు హాజరైనట్లు ఆయన తెలిపారు.

.



## దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల కలెక్టరేట్ దళితుల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కొనియాడారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతి కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి చేశారని అన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు. దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్వహించడం సంతోషంగా ఉందని, మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు, ప్రజల సంక్షేమం కోసం మహనీయులు ఆచరించిన మార్గాలను భావితరాలకు అందిస్తూ ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి ఆంజనేయస్వామి దేవాలయం దర్శించుకున్న. వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 22 (ప్రజా గొంతుక):



వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి దంపతులు గురువారం బీచ్పల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి కొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు మారుతి అర్చనలు నిర్వహించి ఎమ్మెల్యేను స్వామివారి శేష వస్త్రం తో సన్మానించారు.



## బాల ఆంజనేయ స్వామికి అభిషేకం పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో గురువారం రోజున శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో బాల ఆంజనేయ స్వామికి హనుమాన్ జయంతి సందర్భంగా అత్యంత ఘనంగా అభిషేక ఆకు పూజ చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గుడి చైర్మన్. తూర్పునూరి నరసింహ గౌడ్.బోయపల్లి అరుణ్ గౌడ్.పక్కి అంజిరెడ్డి. దోసపాటి అశోక్ గౌడ్.ఎర్ర వినోద్.గుడి డైరెక్టర్లు,భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఖ

## రైతు గుర్తింపు కార్డు కొరకు పేరు నమోదు చేసుకోగలరు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట

మే 22 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో రైతు గుర్తింపు కార్డు కొరకు ఆన్లైన్లో నమోదు ప్రక్రియ గురువారం నుండి వారం రోజులపాటు గ్రామపంచాయతీ వద్ద ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు రైతులు మీయొక్క పట్టా పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ ఫోన్ నెంబర్ తో లింక్ అయిన ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని గ్రామపంచాయతీ వద్ద ఇవ్వగలరని ఏఈఓ అర్చన తెలిపారు ఒకవేళ రైతులు పేరు నమోదు చేసుకోకపోతే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేటువంటి పథకాలు వర్తించని తెలియజేయుచున్నాని తెలిపారు.



# వృద్ధులైనతల్లిదండ్రుల


## బాగోగులను కుమారులు చూసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పారా లీగల్ వాలంటరీ దబ్బెటి శేఖర్ మాట్లాడుతూ రైతులకు కుమారుల నుండి భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల గురించి 60 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ వయవృద్ధుల పౌరుల నిర్వహణ ,రక్షణ,సంక్షేమ చట్టం -2007 ఉన్నదని కుమారులు బాగోగులు చూడకుండా ఇబ్బందులు గురి చేస్తే వయోవృద్ధుల పౌరుల నిర్వహణ ,రక్షణ, సంక్షేమ చట్టం -2007 ప్రకారం ఆర్డిఓ కు ఫిర్యాదు చేయాలని అక్కడ మీకు న్యాయం జరగకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 కాల్ చేయాలని తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏ డి ఏ వెంకటేశ్వర్ రావు , మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య , శాస్త్రవేత్తలు , ఏఈఓ మస్కు శంకరయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి,శ్రీకాంత్ కుంట్లగూడెం,నేలపట్ల, జై కేసారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లొ జ్ఞాపకార్థం సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు










మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు కీర్తిశేషులు నిడమానూరి సీతారామయ్య ఐదో వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సరోజిని కుమారులు- కోడళ్ళు రాజశేఖర్ ప్రవీణ్- రాణి.శ్రీనివాసరావు - చైతన్య మరియు మనవరాళ్లు శ్రావణి భూమిక సరిత.సన్నిధి సహకారంతో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు సీతారామయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారుమధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్



# నూతన ఎమ్మార్వో కు

## శుభాకాంక్షలు తెలిపిన నరసింహా గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం నూతన తహశీల్దార్ వీరభాయి ని మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన పిపల్ పహాడ్ శ్రీ రంగనాథ స్వామీ దేవాలయ ఛైర్మన్ తౌరుపునూరి నరసింహా గౌడ్,బోయపల్లి అరుణ్ గౌడ్,బొమ్మ మహేష్.

# ఓ క్యాసెట్ షాప్ వ్యక్తి చేసిన పొరపాటు.చిరంజీవి

## కెరీర్ కీలక మలుపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చిరంజీవి కెరీర్ కీలక మలుపు తిరగడానికి నెల్లూరులోని లీలామహల్ థియేటర్ తో పాటు ఓ క్యాసెట్ షాప్ వ్యక్తి చేసిన పొరపాటు కారణం అయ్యాయి. ఆ వివరాలు మైండ్ బ్లాక్ అయ్యేలా ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి 45 ఏళ్లుగా టాలీవుడ్ లో మెగాస్టార్ గా వెలుగొందుతున్నారు. తన నటన, డ్యాన్స్, ఫైట్స్ తో చిరంజీవి కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. వచ్చిన అవకాశాల్ని అందిపుచ్చుకుంటూ చిరంజీవి నెమ్మదిగా టాలీవుడ్ లో అగ్రస్థానానికి ఎదిగారు. అయితే చిరంజీవి కెరీర్ లో ఎన్నోఊహించని సంఘటనలు జరిగాయి.సాధారణ హీరోగా ఉన్న చిరంజీవిని స్టార్ గా మార్చేసిన చిత్రం ఖైదీ. 1983లో రూపొందిన ఈ చిత్రం కోదండరామిరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ కోదండరామిరెడ్డి హాలీవుడ్ మూవీ 'ఫస్ట్ బ్లడ్' ఆధారంగా రూపొందించారు. అయితే దీని వెనుక పెద్ద కథే ఉంది. ఖైదీ చిత్రానికి బీజం పడింది నెల్లూరులోని లీలామహల్ థియేటర్లో అంటే నమ్మగలరా? కానీ అది నిజం. నెల్లూరు లీలామహల్ థియేటర్లో జరిగిన సంఘటనతో ఖైదీ చిత్ర ప్రయాణం మొదలైంది.ఖైదీ చిత్ర నిర్మాతలలో ఒకరైన తిరుపతిరెడ్డి అప్పట్లో నెల్లూరులో డాక్టర్ గా పనిచేశారు. ఓ ఇంటర్వ్యూలో తిరుపతిరెడ్డి ఖైదీ చిత్రం ఎలా మొదలైంది అనే విషయాన్ని చెబుతూ.. ఊహించని ట్విస్ట్ తో కూడిన సంఘటన గురించి తెలిపారు. చిరంజీవి ఫ్యామిలీ అప్పట్లో నెల్లూరులో ఉండేవారు. వారి తండ్రితో నాకు అనుబంధం ఉంది. అంతకుముందే నేను చిరంజీవి నటించిన కొన్ని చిత్రాలకు ఫైనాన్స్ చేశాను. నెల్లూరులో డాక్టర్ గా పనిచేసేవాడిని. నైట్ డ్యూటీ లో ఉన్నప్పుడు పక్కనే ఉన్న లీలా మహల్ థియేటర్ లో సినిమాకి వెళ్లేవాడిని. ఏదైనా ఎమర్జెన్సీ అయితే థియేటర్ కి వచ్చి చెప్పేవాళ్లు.లీలామహల్ థియేటర్ లో అప్పట్లో ఇంగ్లీష్ చిత్రాలు మాత్రమే ప్రదర్శించేవారు. ఆ రోజు 'ఫియర్ ఓవర్ ద సిటీ' అనే చిత్రం లీలామహల్ థియేటర్ లో చూశాను. అందులో ఉన్న మాస్ యాక్షన్ నాకు బాగా నచ్చింది. చిరంజీవికి సెట్ అవుతుంది అనిపించింది. దీంతో ఎలాగైనా ఆ చిత్ర క్యాసెట్ సంపాదించి డైరెక్టర్ కోదండరామిరెడ్డికి చూపించాలని అనుకున్నా. చాలా చోట్ల ప్రయత్నించినప్పటికీ ఆ చిత్ర క్యాసెట్ దొరకలేదు. చివరికి కొందరి ద్వారా ముంబైలో ఓ క్యాసెట్ షాప్ ఉందని అక్కడ ప్రతి సినిమాకు సంబంధించిన క్యాసెట్లు దొరుకుతాయని తెలిసింది.వెంటనే ఆ క్యాసెట్ షాప్ కి ఫోన్ చేశాను. ఫియర్ ఓవర్ ద సిటీ చిత్ర క్యాసెట్ కావాలని అడిగాను. 400 రూపాయలు పంపిస్తే వెంటనే క్యాసెట్ ని కొరియర్ చేస్తానని షాప్ లో ఉన్న వ్యక్తి చెప్పాడు. అడిగినట్లుగానే 400 రూపాయలు పంపించాను. క్యాసెట్ నాకు చేరింది. ఇంటికి తీసుకెళ్లే ఓపెన్ చేసి చూస్తే అది ఫియర్ ఓవర్ ద సిటీ కాదు.. షాప్ వ్యక్తి నాకు పొరపాటున ఫస్ట్ బ్లడ్ అనే చిత్ర క్యాసెట్ ని పంపించాడు. చాలా డిసప్పాయింట్ అయ్యాను. క్యాసెట్ ని పక్కన పడేసి షటిల్ ఆడటానికి వెళ్ళిపోయా.తిరిగి ఇంటికి వచ్చాక ఫస్ట్ బ్లడ్ మూవీ అసలు ఎలా ఉంటుందో చూద్దామని ప్లే చేసి చూశాను. ఆ మూవీ కూడా నాకు బాగా నచ్చింది. వెంటనే కోదండరామిరెడ్డి కి చెప్పడం ఆయన చూడడం జరిగింది. ఆ తర్వాత చిరంజీవి కూడా చూసి బాగుందని చెప్పారు. ఆ విధంగా ఫస్ట్ బ్లడ్ మూవీని మన తెలుగు నేటివిటీకి మార్చి ఖైదీ అనే చిత్రాన్ని రూపొందించినట్లు తిరుపతిరెడ్డి తెలిపారు.ఆ విధంగా చిరంజీవి మెగాస్టార్ కావడానికి లీలామహల్ థియేటర్, క్యాసెట్ షాప్ వ్యక్తి చేసిన పొరపాటు కారణం అయ్యాయి. ఖైదీ చిత్రంలో చిరంజీవి నట విశ్వరూపం ప్రదర్శించారు. ఫస్ట్ బ్లడ్ చిత్రంలోని తొలి 15 నిమిషాలు మార్చకుండా ఖైదీ చిత్రంలో చిత్రీకరించారట.





## కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేసిన కైరంకొండ అశోక్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్


భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలం కమిటీ విస్తరణలో భాగంగా కమిటీ లో ఉన్నటువంటి సభ్యులకు నియామక పత్రాలను మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అందజేయడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా నాటి మల్లేశం ఉదరి దివ్య పన్ను శ్రీనివాస్ రెడ్డి పులిగిల్ల శ్రీనివాస్ చారి మండల ప్రధాన కార్యదర్శిగా అభ్యర్థి శేఖర్ గౌడ్ గ్యాస్ అశోక్ రెడ్డి కార్యదర్శులుగా బర్మా నాగరాణి పగిళ్ల లింగారెడ్డి చింతల ఎల్లేష్ యాదవ్ సభ్యులుగా మనం సత్యనారాయణ తోకల మహేందర్ రెడ్డి లకు నియామక పత్రాలు అందజేస్తూ ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ గుజుల సురేందర్ రెడ్డి కంచర్ల గోవర్ధన్ రెడ్డి చినుకని మల్లేష్ యాదవ్ మున్సిపల్ ప్రెసిడెంట్ కదారి కల్పన ఉబ్బు బుచ్చయ్య కట్టకృష్ణ దుర్గయ్యా కదారి అయిలయ్య అల్మాసిపేట గౌతం పబ్బు వంశీ గౌడ్ ఉప్పుగుల నాగరాజు ఉదరిప్రసాద్ మొర నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శుఎంపిక.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథ అధ్యక్షతన అధ్యక్ష కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగినది. ముష్టికుంట్ల గ్రామ అధ్యక్ష కార్యదర్శులుగా దుగ్గిభద్రయ్య, బొడ్డుపల్లి వీరబాబు, చోప్పగట్లపాలెం అధ్యక్ష కార్యదర్శులుగా ఏసుపోగు నాగేశ్వరరావు మండేపూడి గోర్కె, బ్రాహ్మణపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా పాటిబండ్ల సుబ్బారావు కొంగర జగన్ మోహన్ రావు, మోటమర్రి అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్కే ఖాసీం సాహెబ్ కన్నెపోగు రవీంద్రబాబు నారాయణపురం అధ్యక్ష కార్యదర్శులుగా కరివేద కనకారావు ముప్పవరపు ధర్మరాజు రాయన్నపేట అధ్యక్ష కార్యదర్శులుగా తూము పురుషోత్తంరావు, తోటపల్లి నరేష్, బోనకల్లు అధ్యక్ష కార్యదర్శులుగా బండి రామారావు అంతోటి శాంతి కృష్ణ రాపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా సాదినేని సీతారామకృష్ణ ఏనుగు శంకరరావు గోవిందాపురం ఎల్ అధ్యక్ష కార్యదర్శులుగా మామిళ్ళ నరసింహారావు జట్టెం కిరణ్ గార్లపాడు అధ్యక్ష కార్యదర్శులుగా తాతా శ్రీనివాసరావు సాదినేని రామారావు, కలకోట అధ్యక్ష కార్యదర్శులుగా చావా శేషగిరిరావు అబ్బూరి రాజు వేణు రావినూతల అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్ కే బాజీ షరీఫ్ బానోతు వెంకటేశ్వర్లు ఆళ్లపాడు అధ్యక్ష కార్యదర్శులు గా మరీదు బరకయ్య, తాళ్లూరి కోటేశ్వరరావు సీతానగరం అధ్యక్ష కార్యదర్శులుగా గుడారి వెంకయ్య చెంగల ముత్తయ్య గోవిందాపురం ఏ అధ్యక్ష కార్యదర్శులుగా కావూరి జనార్దన్ రావు వడ్డెబోయిన సాయి చిరునోముల అధ్యక్ష కార్యదర్శులుగా గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు రావూరి నరేష్ పెద్ద బీరవల్లి అధ్యక్ష కార్యదర్శులుగా కంచేటి వెంకటేశ్వర్లు, పులగం హనుమంతరావు తూటికుంట్ల అధ్యక్ష కార్యదర్శులుగా సాదినేని కొండలరావు పాపినేని శ్రీనివాసరావు జానకిపురం అధ్యక్ష కార్యదర్శులుగా పంది దాసు కోట గురవయ్య లక్ష్మీపురం అధ్యక్ష కార్యదర్శులుగా మోడేపల్లి శ్రీనివాసరావు కిలారు రమేష్ చిన్న బీరవల్లి అధ్యక్ష కార్యదర్శులుగా సంద్ర ప్రసాదు రాటకొండ నవీన్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో...

### కావలి దశరథ

మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కావలి దశరథ ఇందిరమ్మరాజ్యంలోనే పేదవారికి న్యాయం జరుగుతుంది

ఇందిరమ్మ ఇల్లు పేదవాడి కళ్ళల్లో ఆనందం

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంత ఇంటి కల నెరవేరుస్తూ ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో... పెద్దపులి నాగారం గ్రామంలో.. మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కావలి దశరథ.. ఆధ్వర్యంలో.. అలాగే ఇందిరమ్మ కమిటీ సభ్యులు... గణపురం రాజు. ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వైస్ ప్రెసిడెంట్ ఎండి అన్వర్ ఖాన్, తాహెరా బేగం, గాజులపల్లి నరసింహ తో కలిసి లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను అందజేసి మరియు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కొత్తపల్లి సిద్ధులు గౌడ్ మాజీ వార్డ్ సభ్యులు, మహమ్మద్ సాకేర్ ఖాన్, మహమ్మద్ అబ్బాస్ ఖాన్, షేక్ పైసల్, షేక్ రషీద్ మరియు కావలి శ్రీశైలం గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

## ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల




భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే,సోషలిజం ఆశయాల సాధన కోసం విద్యార్థి లోకం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ప్రపంచంలో సోషలిజం క్లాస్ ను కడిగళ్ల భాస్కర్ గారు బోధించారు, రెండో క్లాసును మతం మతోన్మాదం క్లాస్ ను గడ్డం వెంకటేష్ బోధించడం జరిగింది,క్లాస్ ప్రారంభ సూచికంగా భగత్ సింగ్ చేగువేరా చిత్రాలను, పూలమాల వేసి, నివాళులు అర్పించందం జరిగింది ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ. భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే, భారత దేశంలో కులం,మతం పేరుతో రాజకీయం చేస్తే కొన్ని రోజులకే పతనమైతాన్ని ప్రపంచం మొత్తం యువత కూడా ఈరోజు సోషలిస్టు దేశాలైనటువంటి చైనా, వియత్నం చుట్టూ తిరుగుతున్నారని ,కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని మతం పేరుతో అడ్డం పెట్టుకొని కాలం కడుతుందని,మతాల పేరుతో అడ్డుపెట్టుకొని తన రాజకీయాన్ని కొనసాగితోని ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గర పడ్డాయని, బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మతాల మధ్య చిచ్చు పెడుతూ మన దేశాన్ని కూడా మతరాజ్యంగా చేయాలని కుట్రలు చేస్తున్నారు భారతదేశం అనేది భిన్నత్వంలో ఏకత్వం మన దేశాన్ని మతకలహాలుగా సృష్టించాలని ప్రయత్నం చేస్తా ఉన్నది,మతం పేరు వాడుకుని దళితుల,మహిళల, కార్మికుల,విద్యార్థుల మీద దాడులు జరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం తన ఏజెండను విద్యార్థి లోకంలో అమలు చేయడానికి నూతన విద్యా విధానం తీసుకువచ్చింది,ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా విద్యార్థులకు పోరాడాలని అదేవిధంగా విద్యార్థులు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజ లక్షణాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ జెండాను తెల్లని చుక్కలు ఎర్రని చుక్క కాపాడడం కోసం నిరంతరంగా కష్టపడాలని ఈ దేశంలో చదువుకున్న అందరికీ సమానమైనటువంటి విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా అందరికీ సమానమైనటువంటి స్వాతంత్రం కోసం, బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా పోరాడాలని ఈ దేశానికి ప్రత్యేకమైన శక్తిగా సోషలిజమే సాధించడం కోసం విద్యార్థులకు అందరు కూడా పాటుపడాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి తీగుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, మైసూర్ నరేందర్, జిల్లా నాయకులు గాయత్రి,వరుణ్,నందు,సాయి,సాయి,విక్రమ్ ప్రశాంత్ శివతదితరులు పాల్గొన్నారు.

# హిందూఐక్యత శక్తి యాత్రలో పాల్గొన్నశ్రీరాములు అందెల

## అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాలను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్క హిందువు సిద్ధంగా ఉండాలి - శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించినటువంటి హిందూ ఐక్యత శక్తి యాత్ర కు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆంజనేయస్వామి విగ్రహానికి మహా హారతి ఇచ్చి కాషాయ జెండాను ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ధైర్యం, భక్తి, నిజాయితీ, జ్ఞానం, ఆరాధన, సేవ లాంటి లక్షణాలు ఆంజనేయస్వామి లో కనిపిస్తాయని...అలాంటి వీరుడు మనందరికీ ఆదర్శమని అన్నారు. నేడు మన భారతదేశం మీద, హిందూ ధర్మం మీద, మన సంస్కృతి, సాంప్రదాయాల మీద, మన దేవాలయాల మీద, అనేక దాడులు నిరంతరం జరుగుతున్నాయని, అలాంటి దుష్టశక్తులను ఎదుర్కోవడానికి హిందూ ధర్మ పరిరక్షణకు మనందరం సంఘటితం కావాలని.. ఆ హనుమంతుడు మనందరికీ శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల వల్ల అటు దేశానికి, ఇటు హిందూ ధర్మానికి ప్రమాదం పొంచి ఉందని..ప్రశాంతంగా జీవిస్తున్న హిందువుల పైన దాడి జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని కావున హిందువులంతా సంఘటితమై ఈ రోహింగ్యాలను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని హిందూ బంధువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, వివిధ క్షేత్రాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు పెద్దవాడి కళ్లలో ఆనందం ....



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడా గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో కొలనుగూడ గ్రామంలో అత్యధిక ఇండ్లు మంజూరు కావడం జరిగింది ఈరోజు గ్రామంలో ప్రభుత్వం దాకోసం ముగ్గు పోయించడం జరిగింది గ్రామా అధ్యక్షులు బండ వేణుగోపాల్ కృష్ణ ఆద్వర్యంల గ్రామ అధ్యక్షుడు బండ వేణుగోపాల కృష్ణ గ్రామ ఉపాధ్యాయ క్షేమం కోరే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండుపడకల గది ఒక్కటి గూడా ఇవ్వలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# వడమాల అలంకరణలో ఆంజనేయస్వామి

ప్రజా గొంతుక న్యూస్,(మే22) సూర్యాపేట:సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ శర్మ ఆంజనేయస్వామి ని భారీ వడమాలలతో ప్రత్యేకంగా అలంకరించి ఆకు పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు అనంతుల గణేష్, అనంతుల రామలింగయ్య, అనంతుల సందీప్, అనంతుల సూర్యనారాయణ,అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, అనంతుల శ్రీను, అభివృద్ధి కమిటీ సభ్యులు వాసుదేవరావు, ప్రభాకర్ ల్, తోట శ్యాంసుందర్, గుండా శంకర్, రాజయ్య, దుర్గాప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తెల్లం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం.చర్ల మండలం, చర్ల గ్రామంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 29 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మండలంలోని 29 కుటుంబాలకు 3,364,000/- కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ డిటి ముద్దరాజు ఫిక్స్ చైర్మన్ రవి మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ సీనియర్ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ ను దూషిస్తూ ట్రోల్ చేస్తున్న వ్యక్తులపైహైదరాబాద్ సైబర్క్రైం డిసిపికి పిర్యాదు

హైదరాబాద్ ప్రజాగొంతుక ప్రతినిధి 22 మే 2025



సామాజిక ఉద్యమనేత, శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. అద్దంకి దయాకర్ పై వివిధ సామాజిక మీడియాల ద్వారా అసభ్యపదజాలంతో దూషిస్తున్న కొందరి వ్యక్తులపై మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు పిల్లి సుధాకర్ జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరి రమేష్ ఇలా ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ సైబర్ క్రైం బ్రాంచ్ డిసిపి డి. కవిత గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. అద్దంకి దయాకర్ పైన వాట్సప్, ఫేస్బుక్, యూట్యూబ్ లలో కొందరు పనిగట్టుకొని అసత్యపు ప్రచారాలతో ట్రోల్స్ చేయడమే కాకుండా, పరుష పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలుపడమైనది. సైబర్ క్రైమ్ ఫోలీసులను కలిసిన వారిలో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, గ్రేటర్ హైదరాబాద్ అద్యక్షులు అల్లిబిల్లి మహేందర్ మంచినీళ్ల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వేంచేసి ఉన్న హనుమాన్ దేవాలయంలో స్వామివారికి పంచామృత అభిషేకంలో ఆకు పూజ అష్టోత్తరము హనుమాన్ చాలీసా పారాయణం వేద పండితులచే దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిల మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా గుర్రం వెంకటేశం వర్గాల రవి వెన్నెల గౌడ్ తూర్పాటి నరసింహ వేద పండితులు బ్రహ్మశ్రీ సుధాకర్ శర్మగారు, రోహిత్ మిశ్రా తదితర భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ పవనసుతుడు శ్రీ ఆంజనేయుడు మన అందరిని మన ప్రాంతాన్ని సుభిక్షంగా ఉంచాలని మనసారా శ్రీ ఆంజనేయంని ప్రార్థిస్తున్నా ము ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని సాయంత్రం శ్రీ హనుమాన్ ర్యాలీ విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం కాబట్టి భక్తులందరూ కూడా ఈ యొక్క హనుమాన్ ర్యాలీలో పాల్గొనాల్సిందిగా కోరుచున్నాము.... ఇట్లు .. బొబ్బిళ్ళ మురళి చైర్మన్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ మరియు ధర్మకర్తలు.

# పెద్దవాడికి అండగా ఇందారమ్మ ఇల్లు

## గుమ్మడవెల్లి గ్రామలో మంజూరైన ఇల్లు 41 మంది కి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో....తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పాలనలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి నేతృత్వంలో కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో గుమ్మడవెల్లి గ్రామంలో అత్యధిక ఇండ్లు మంజూరు కావడం జరిగింది ఈరోజు గ్రామంలో ప్రభుత్వం ద్వారా ఇండ్లు మంజూరైన 41 మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాన్ని అందజేసి మరియు భూమి పూజ చేసి ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోయించడం జరిగింది కార్యదర్శి పోల్కం శ్రీశైలం ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉండెల బాబురావు,సబావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్ కురుమ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు యెకుల మహేందర్ కురుమ మాట్లాడుతూ పేదవాడి సంక్షేమం కోరే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండుపడకల గది ఒక్కటి గూడా ఇవ్వలేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళ నవీన్, గౌని కుమార్,దినేష్, తాళ్ళ వెంకటేష్, యాదగిరి, కొంపల్లి కుమార్,అజులా పురం పాండుగౌడ్,కమాటి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారులతో రివ్యూ మీటింగ్,

## స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పుష్ప నగేష్ యాదవ్,

ప్రజా గుంతక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 22,



ఈరోజు రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న కార్పొరేటర్ కార్యాలయంలో హెచ్ఎం ఎండిఎ,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో ఓల్డ్ రామచంద్రాపురం లో ఉన్న రాయసముద్రం చెరువు యొక్క అభివృద్ధి గురించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ .అనంతరం రాయసముద్రం చెరువు ను అధికారులతో కలిసి సందర్శించిన కార్పొరేటర్.త్వరలోనే ఇరిగేషన్ విభాగ అధికారులతో కలిసి మరలా అన్ని విభాగల అధికారులతో కలిసి పర్యటించి,ఏ విధంగా అభివృద్ధి చెయ్యాలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అని కార్పొరేటర్ తెలిపారు.వారితో హెచ్ఎండిఎ ఏఈ రంజిత్,ఇంజనీరింగ్ డీఈ నరేందర్,ఏఈ దివ్య తేజ,చిగురు శ్రీను,కిరణ్ గౌడ్,రవి గౌడ్,సంతోష్ తదితరులు.

# శ్రీ హనుమాన్ జయంతోత్సవం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 22,



హనుమంతుని జీవితం గురించి వివిధ గాథలు ప్రచారంలో ఉన్నాయి. ప్రధానంగా రామాయణంలో హనుమంతుడు శ్రీరాముని బంటుగానే ప్రస్తావింపబడింది. కొన్ని పురాణాలు , ఉపనిషత్తులు , సంప్రదాయ గాథలలో మరికొన్ని విషయాలు , కథలు ఉన్నాయి. ఇక జానపద సాహిత్యంలోనూ , వివిధ స్థలపురాణాలలోనూ కొల్లలుగా గాథలున్నాయి. ఈ వ్యాసంలో ప్రధానంగా వాల్మీకి రామాయణ ఇతివృత్తమైన గాథ క్లుప్తంగా ఇవ్వబడింది. ఆంజనేయ స్వామి జననం,పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. అతని తల్లి అంజన కథతో సంబంధం కలిగి ఉన్నది. అంజన అనే ఆడ వానరం మరియు కేసరి అనే పురుష వానరం యొక్క కుమారునిగా జన్మించాడు. గతంలో అంజన బ్రహ్మ న్యాయస్థానంలో ఒక అప్సరసలా ఉండేది. ఆమె బాల్యంలో ఒక ముని తపోభంగం కలిగించినందుకు శపించబడింది. ఆమె బాల్యంలో , కాళ్ళు ముడుచుకుని ధ్యానంచేసుకుంటున్న వానరాన్నిని చూసి , ఆశ్చర్యంతో ఉత్సాహభరితంగా , చిన్నపిల్ల అయిన అంజన వానరం పైన పండ్లు విసిరింది. హఠాత్తుగా ధ్యానానికి భంగం కలిగిన వానరం రూపంలో ఉన్న ముని నిజరూపం పొంది , కోపంతో అంజనను , ఆమె ఎవరితోనైన ప్రేమలో పడిన్నప్పుడు వానరంగా మారమని శాపం ఇచ్చాడు. అంజన చేసిన తప్పు తెలుసుకుని ఆ మునిని క్షమాభిక్ష పెట్టమని యాచించింది మరియు ఆ ముని శాంతపడి ఆమె వానర రూపంలో ఉన్నా , ఆమెను ఎవరైతే ఇష్టపడతారో మరియు శివుని అవతారమైన శిశువుకు ఆమె జన్మ ఇచ్చినప్పుడు ఆమె శాపం నుండి విడుదల అవుతుందని వరమిచ్చాడు. అందువలన శాపవిమోచనానికి అంజన భూమిపైన జన్మించింది. అడవిలో నివాసం ఏర్పరచుకున్న అంజన ఒక రోజు ఒక పురుషుడిని చూసింది మరియు ఆమె అతనితో ప్రేమలో పడింది. ఆమె ప్రేమలో పడిన క్షణం నుండి , వెంటనే ఆమె వానర రూపంలోకి మారింది. ఆ మనిషి అంజన వద్దకు వచ్చి తన నామధేయం, కేసరి , అని వానారములకు రాజును అని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అంజన వానర ముఖం కలిగి ఉన్నా అతనిని చూసి ఆశ్చర్యపోయింది మరియు ఇచ్ఛానుసారం వానరం మరియు మానవరూపాలను మార్చుకోగలిగిన శక్తి గల అతనిని చూసి అబ్బురపడింది. అతను తనను వివాహమాడమని అంజనను కోరాడు. అంజన మరియు కేసరి ఆ అడవిలోనే వివాహం చేసుకున్నారు. అంజన శివుడికి పూజలు జరిపి తపస్సు చేసింది. సంతోషించిన శివుడు ఆమెను కోరిక కోరుకోమన్నాడు. అంజన , ముని శాపవిమోచనం కోసం శివుడిని తన కుమారుడిగా జన్మించమని కోరుకున్నది. శివుడు ఆమె అభ్యర్ధనను ఆమోదించాడు.ఇంకో వ్కైపు దశరథుడు , అయోధ్య రాజు సంతానం కోసం పుత్రకామేష్టి యజ్ఞం నిర్వర్తిస్తున్నాడు. తృప్తిచెందిన అగ్నిదేవుడు రాజుకు పవిత్రమైన పాయసం ఇచ్చాడు మరియు ద్కైవాంశసంభూతులైన సంతానం కోసం ఆ పాయసాన్ని అతని భార్యలకు పంచిపెట్టమని చెప్పాడు. రాజు , అతని పెద్ద భార్య అయిన కౌసల్యకు ఒక భాగం ఇచ్చాడు. ఆ పవిత్ర పాయస భాగాన్ని ఒక గాలిపటం దూరంగా తీసుకెళ్ళింది. ఆ గాలిపటం ఆ పాయసభాగాన్ని(తీపి ఆహారము) అంజన తపస్య స్థలంలో పడవేసింది. మహాదేవుడు , అంజనా చేతుల్లో ఆ పాయసాన్ని ఉంచమని వాయు , గాలి దేవుడిని ఆజ్ఞాపించాడు. పాయసాన్ని చూసిన అంజన అది శివుని దీవేనలుగా భావించి సంతోషంగా ఆమె దానిని త్రాగింది.ఆమె వానర ముఖంగల శివుని అవతారమైన శిశువుకి జన్మ ఇచ్చింది మరియు ఈ బాలుడు అంజనాదేవికి జన్మించటం వలన ఆంజనేయుడని , కేసరినందనుడని , వాయుపుత్ర లేదా పవనపుత్ర అంటే వాయువు యొక్క కుమారుడని వివిధ పేర్లతో ప్రసిద్ధి చెందాడు. తన బాల్యదశలో కూడా హనుమాన్ చాలా శక్తివంతమ్కైనవాడు. అతను , తన తండ్రిఅయిన కేసరి , తల్లి , అప్సర అంజన యొక్క శక్తి , వాయువేగం గలవాడు. హనుమాన్ జననం వలన అంజన శాపవిమోచనం పొందింది మరియు స్వర్గం తిరిగివెళ్ళింది.భక్తులెందరో హనుమంతుణ్ణి ఆదర్శనీయ దైవంగా ఆరాధిస్తారు. అతణ్ణి మహాబలుడు , బుద్ధిశాలి , కపిశ్రేష్టుడు , సర్వశాస్త్ర పారంగతుడు , స్వామిభక్తి పరాయణుడు , రామదూత అంటూ ఎన్నోవిధాలుగా ప్రస్తుతిస్తారు. తల్లి అంజనాదేవి కనుక అతణ్ని ఆంజనేయుడంటారు. అతని తండ్రి ఎవరనే విషయంలో శివమహాపురాణం , రామాయణం , పరాశరసంహిత మొదలైన గ్రంథాల్లోని వైవిధ్యగాథలతో అతడి దివ్యజననం ముడిపడి ఉంది. హనుమాన్ , ఏడుగురు చిరంజీవులలో ఒకడు మరియు శ్రీరాముడికి ప్రియమైన భక్తుడు. అతను లంక రాజు , రావణుడి బారి నుండి సీతను కాపాడి తిరిగి శ్రీ రాముడికి అప్పగించాడు. హనుమాన్ కథ , మన జన్మ యొక్క రహస్యం , శక్తి గురించి తెలుసుకోవటంలో మనకు సహాయపడుతుంది.జన్మతః బలసంపన్నుడు అయిన ఆంజనేయుడు ఒకమారు ఉదయించుచున్న సూర్యబింబమును చూచి పండు అనుకొని తినుటకు ఆకాశమునకెగిరెను. అప్పుడు జరిగిన ఘటనలలో ఇంద్రుడు తన వజ్రాయుధంతో ఆ బాలుని దవడ 'హనుమ' పై కొట్టెను. అలా కొట్టడం వల్ల ఆ బాలుని దవడకు చొట్ట పడినది. చొట్ట పడిన దవడ కలిగిన వాడవడం చేత హనుమంతుడనే పేరు వచ్చింది. తన కొడుకు దెబ్బ తిన్నందుకు ఆగ్రహించి , వాయుదేవుడు వీచటం మానివేశాడు. అపుడు బ్రహ్మాది దేవతలు హనుమంతున కనేక వరాలిచ్చి వాయుదేవుని శాంతింప జేశారు. ఆంజనేయస్వామి అవతారాలు తొమ్మిది,హనుమంతుడు కూడా దుష్టశిక్షణ , శిష్టరక్షణ కోసం అవతారాలు ఎత్తాడు. అవి తొమ్మిది. హనుమన్నవావతారాలంటారు. పరాశర సంహితలో పరాశర మహర్షి వాటిని వివరించడం జరిగింది. 1. ప్రసన్నాంజనేయస్వామి. 2. వీరాంజనేయస్వామి. 3. వింశతిభుజాంజనేయ స్వామి. 4. పంచముఖాంజనేయ స్వామి. 5. అష్టాదశ భుజాంజనేయస్వామి. 6. సువర్చలాంజనేయ స్వామి. 7. చతుర్భుజాంజనేయ స్వామి. 8. ద్వాత్రింశద్భుజాంజనేయస్వామి. 9. వానరాకార ఆంజనేయస్వామితంత్రశాస్త్రంలో హనుమంతుణ్ణి ఆరాధిస్తే సమస్త క్షుద్రపీడలు పటాపంచలై పోతాయి.దశమహావిద్యలతో సమానమైన శక్తి కలవాడు ఆంజనేయుడు. హనుమంతుడు తంత్రదేవతలందరిలోకి అధికుడు. ఆంజనేయునికి అష్టసిద్ధులు ఉన్న కారణంగా ఆయనను ఉపాసించిన వారికి మానవాతీత శక్తులు లభిస్తాయి.ఆయన అష్టసిద్ధులు,1. అణిమాసిద్ధి : శరీర పరిమాణం ఆవగింజంత చిన్నదిగా చేసుకోగల శక్తి. 2. మహిమాసిద్ధి : శరీర పరిమాణం పర్వతమంత పెంచుకోగల శక్తి. 3. లఘిమాసిద్ధి : శరీరం బరువును నువ్వుగింజ కన్నా తక్కువ బరువుగా చేసే శక్తి. 4. గరిమ : శరీరం బరువును పర్వతమంత బరువు పెరిగేలా చేసే శక్తి. 5. ప్రాప్తిసిద్ధి : ఎక్కడికైనా ప్రయాణించగల శక్తి. దేనినైనా పొందగలిగే శక్తి. 6. పరకామ్యసిద్ధి : ఎవరూ తగ్గించలేని ఆత్మబలాన్ని కలిగిఉండే శక్తి. 7. వశిత్వసిద్ధి : అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని కలిగిఉండే శక్తి. 8. ఈశిత్వసిద్ధి : దేనినైనా సృష్టించగల మరియు దేనినైనా నాశనం చేయగల శక్తి.శ్రీ హనుమంతుని ప్రదక్షిణాలు ఎలా చేయాలి,హనుమంతునకు ప్రదక్షిణములు ఇష్టం. ఏ దేవాలయానికి వెళ్ళినా మూడు ప్రదక్షిణాలు చెస్తాం. కాని హనుమంతుని ఆలయానికి వెళ్లినప్పుడు ఐదు ప్రదక్షిణాలు చేయాలి. ప్రదక్షిణన మస్కారాన్ సాష్టాంగాన్ పంచ సంఖ్యాయా, అని ఆర్ష వాక్యం. మామూలుగా ప్రదక్షిణాలు చేసేటప్పుడు కూడా ప్రదక్షిణ శ్లోకాలు చదువు కోవాలి. సకల రోగ , భూతప్రేత పిశాచాది భాధలు తొలగుటకు , అభిష్టకి ప్రదక్షిణాలు సుప్రసిద్దాలు. ప్రదక్షిణాలు చేసి సంతానం పొందిన వారెందరో ఉన్నారు. కాబట్టి భక్తులను ఏ బాధలో ఉన్నా ప్రదక్షిణాలకు ప్రోత్సహించండి. నియమాలు పాటించటం ముఖ్యం. రోజు ఒకే మారు 108 లేదా 54 అదీ చేయలేనివారు 27 పర్యాయాలు చేయాలి. పుష్పములు. వక్కలు , పసుపుకొమ్మలు వంటి వాటిని లెక్కించడానికి వాడటం మంచిది. ప్రదక్షిణాలు చేస్తూ చదవాల్సిన ధ్యానం.శ్రీ హనుమన్ జయ హనుమాన్ జయ జయ హనుమాన్,శ్లోఎఎ ఆంజనేయం మహావీరం – బ్రహ్మవిష్ణ శివాత్మకంతరుణార్క ప్రభంశాంతం – రామదూతం నమామ్యహంశ్లోఎఎ మర్కటే శ మహొ త్సాహ – సర్వశోక వినాశనశత్రూన్సంహర మాం రక్ష – శ్రియం దాపయ మే ప్రభోఎఎఅని చదువు కొంటూ ప్రదక్షిణాలు చేయాలి. కోరిక మేరకు మండలం , అర్ధ మండలం కాని ప్రదక్షిణాలు చేసి చివరిలో స్వామికి విశేషార్చన జరిపించియాకృత్తె రేభి: ప్రదక్షిణ ణైఎ శ్రీ సువర్చలా సమేత హనుమాన్ సుప్రిత స్సుప్రసంనో వరదో భూత్వా మామాభిష్ట సిద్ధం దదాతు,అని జలాన్ని అక్షతలతో వదలిపెట్టాలి. ప్రదక్షిణ కాలంలో బ్రహ్మచర్యం , శిర స్నానం , నేలపడక , సత్వికాహారం వంటి నియమాలు పాటించాలి.ఆచరణ,భక్తులకు ఏ బాధలు కలిగినా నియమాలు చెప్పివారు ప్రదక్షిణాలు చేయునట్లు ప్రోత్సహించి వారి బాధలు స్వామిద్వారా తోలగునట్లు చేయాలి. హనుమత్ర్ప దక్షిణ ధ్యానం శీలాఫలకంపై చెక్కించి ఆలయాన అతికించాలి. మామూలుగా ఐదు ప్రదక్షిణాలు చేయమని భక్తులకు తెలపాలి.అభిషేకం,పరమ వైష్ణవ శిఖామణి అయిన హనుమంతుడు రుద్రాంశ సంభూతుడు కాబట్టి ఆయనకు అభిషేకం ఇష్టం. అందులోనూ మన్యు సూక్త అభిషేకిస్తే పరమానంద భరితుడు అవుతాడు , కోరికల్ని తీరుస్తాడు. స్వామి పుట్టిన నక్షత్రం పూర్వభాద్ర రోజు తప్పకుండా చేయాలి. వారం వారం , నిత్యమూ చేయగలగటం మరీ మంచిది.ఆచరణ,మన్యుసూక్తం నేర్చుకొని భక్తులకు దాని విలువ తెలిపి ప్రతి పర్వదినానా దాతల ద్వారా అభిషేకం జరిపింపజేయాలి,మంగళ వార సేవ,మంగళవారంనాడు హనుమంతునకు శరీరంపై సింధూరం పూయటం చాల ఇష్టం. అంతా కుదురనివారు మూతికయినా తప్పక పూయాలి. సింధూరార్చన చేయటం , అరటి పండ్లు నివెదించటం చేయాలి. అందుకు కారణమైన విశేషగాథ ఉంది.శనివార సేవ,హనుమంతుడు శనివారం జన్మించాడు. కాబట్టి ఆయనకు శనివారం ఇష్టమైనది. నాడు యథాశక్తి విశేషార్చన , సహస్రనామాదికం చేయాలి. భక్తులచే అప్పాలు , వడ మాల వంటి విప్రోత్సహించి చే యించి స్వామికి సంతృప్తి కలిగించాలి.పంచ సంఖ్య,హనుమంతుడు పంచ (ఐదు) సంఖ్య ఇష్టం కాబట్టి చెసే ప్రదక్షిణాలు , నమస్కారాలు ఐదు చేయాలి. అరటి పండ్లు వంటి ఏవయినా ఐదు సంఖ్యలలో సమర్పించుట స్వామికి ప్రీతికరం.హనుమజ్జయంతి,హనుమంతుడు వైశాఖ మాసంలో , కృష్ణ పక్షంలో , దశమితిథి పూర్వభాద్రా నక్షత్రం , శనివారం , కర్కాటక లగ్నంలో , వైధృతి యోగంలో జన్మిచాడు. ఇవి ఖగోళాది సకల ప్రమాణాలతో ఏ , కల్పాంతర గాథలను బట్టి ఎవరో చేప్పారని భిన్న భిన్న తిథులలో హనుమజ్జయంతి కొందరు జరుపుతున్నారు. సాధారణంగా మే నెలలో వచ్చే వైశాఖ బహుళ దశమినాడు తప్పక జయంతి జరపాలి. వీటిని పంచాహ్నికంగా ఐదు రోజులు ఇలా శక్తి కొలది జరుపవచ్చు.విశేషార్చనలు సామూహిక కార్యక్రమాలు నిర్వహించాలి.ఆచరణ,సంవత్సరంలో ఈ ఒక్క జయంతినాడయినా భక్తులు మారేడుదళం , సింధూరం మల్లెపూలు లేదా తములపాకులు , తులసిదళం , ప్రోత్సహించి లక్షార్చన వంటి వాటితో జరిపించాలి.

## ప్రతి ఉపాధ్యాయుడు తమ భోధనా నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

### రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ లింగయ్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ప్రతి ఉపాధ్యాయుడు తమ భోధనా పద్దతులను కాలానికి అనుగుణంగా మెరుగు పరుచుకోని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా అవసరం ఉందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు లీడర్ సిఫ్ క్వాలిటీ, కంటిన్యూఎస్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ పై కొనసాగుతున్న శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఆయన సందర్శించి, శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్న ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంగూరు మండల ఉపాధ్యాయులను ఉద్దేశించి అడిషనల్ డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా ఉపాధ్యాయులందరూ ఈ 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని పిలుపునిచ్చారు. టీచర్లందరూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని విద్యా ప్రమాణాల పరంగా ముందువరుసలో నిలబెడతారనే నమ్మకం, విశ్వాసం తనకు ఉందని ఆయన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలు, విద్యా వ్యవస్థ బలోపేతానికి సంవత్సరానికి 17 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 16 లక్షల 80 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 1 లక్షా 10 వేల మంది ఉపాధ్యాయులు పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు మరింత సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించేలా కృషి చేయాలని సూచించారు.ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విధిగా తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు తమ పర్యవేక్షణలో మెరుగైన బోధన పద్ధతులను ఉపాధ్యాయులు అవలంబించేలా చూడాలని సూచించారు. టీచర్లు తమ బెస్ట్ ప్రాక్టిసెస్ ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, ప్రభుత్వ పాఠశాల నమోదును కూడా పెంచాలన్నారు.ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చి విద్యార్థులందరూ ధారాళంగా చదవడం, రాయడం వంటి అంశాలపై ఉపాధ్యాయులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి బరపటి వెంకటయ్య, టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహ, వంగూరు మండల ఎంఈఓ మురళి మనోహరా చారి, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పంచముఖ హనుమాన్ జయంతోత్సవాలు

" వ్యవస్థాపక అధ్యక్షులు. గోశిక స్వామి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



హనుమాన్ జయంతోత్సవం సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీలోని మార్కండేయ దేవాలయ ప్రక్కన మణికంఠ సాయి శ్రీనివాస్ కాలనీలో శ్రీశ్రీశ్రీ మరుద్వత. మద్దెలమ్మ దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ స్వామి వారికి పూజా కార్యక్రమం నిర్వహించి. ప్రసాదం వితరణ చేయడం జరిగింది. పంచముఖ హనుమాన్ దేవాలయానికి భక్తులు గోశిక కమల్నాథ్. గోశిక దినేష్ కుమార్. సహకారంతో హనుమాన్ గధ ను అలంకరించడం జరిగింది. అనంతరం మరుద్వతీ మాత భజన మండలి వారిచే భజన సంకీర్తన గావించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి కార్యదర్శి గోశిక రవి. గుర్రం నరసింహ. గంజి రామచంద్రపురం. జిల్లా నరసింహ. వనం రాజు. బాల్యం చంద్రయ్య. కోడి వనిత వనం. జయశ్రీ. గోశిక సుమతి. గోషిక కరుణాకర్. వనం ధనంజయ. గోషిక పురుషోత్తం. బడుగు శ్రీరాములు. రాపోలు శ్రీరాములు. బడుగు బాలరాజు. గోశిక అంజయ్య. గోశిక నరేందర్. లక్ష్మీనారాయణ. గోశిక పాండు. గోశిక ప్రభాకర్. సింహాచలం. గోశిక బాలు. మత్స్యగిరి. చిక్క నరహరి. గంగాదేవి రమేష్. మసరం యాదగిరి. పిల్లలమర్రి యాదగిరి. కోడి నరసింహ. కాలనీవాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ రాజ్యం తోనే పేదోడి కల నెరవేరుతుంది

### మహేశ్వరం డైరెక్టర్ బోధ పాండురంగారెడ్డిరాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు పునాదులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో పేదోడి సొంతింటి కల నెరవేర్చందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో మూడో వార్డులోని ఇందిరమ్మ ఇండ్లు మంజీర అయినా లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి మార్కింగ్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోధ పాండురంగ రెడ్డి, మునగని రాజు, కోటగాళ్ల రాజ్ కుమార్, కోటగళ్ల రంజిత్ కుమార్,బాలరాజ్, రామస్వామి,అర్జున్, స్వామి, మధుకర్, వార్డు ఆఫీసర్లు అశోక్,మల్లేష్ మనోహర్, వినయ్ పాల్గొన్నారు



## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేకపూజలో పాల్గొన్న మార్కెట్‌కమిటీ చైర్మన్‌ఉబ్బువెంకటయ్య

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

హనుమాన్ జయంతి సందర్బంగా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14,వ వార్డులో ఉన్నటువంటి శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామివారికి అభిషేకం,ఆకు పూజ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారితో పాటు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొన్నారు పట్టణ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, బత్తుల విప్లవ్, గుడి అధ్యక్షుడు సంధగల్ల నాగరాజు, ఉడుగు రమేష్, శ్యామకూర యాదయ్య, డైరక్టర్ పబ్బు శ్రీకాంత్, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసహాయంఅందించిన వడ్డేపల్లి.సూరి బాబు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల



జిల్లా.జోగులాంబగద్వాలజిల్లాఅలంపురంనియోజకవర్గంవడ్డేపల్లిమున్సిపాలిటీకేంద్రమైనశాంతినగర్,పట్టణంలోనితొమ్మిదవ వార్డు రామచంద్రా నగర్ కాలనీకి చెందిన చాకలినాగయ్యవృద్ధుడు( 75)గురువారంచనిపోవడంతో విషయం తెలుసుకున్న వడ్డేపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్,ఆర్ఎస్,కరుణ భర్త వడ్డేపల్లి సూరి మృతుని గృహానికి వెళ్లి భౌతికకాయానికిపూలమాలవేసి,నివాళులర్పించికుటుంబానికితమప్రగాఢసానుభూతినీతెలియజేశారు.

ఈ సందర్భంగా దహన ఖర్చులనిమిత్తంమృతుని కుటుంబ సభ్యులైన డ్రైవర్,అమరకురూ5000 /-రూపాయలు తన చేతుల మీదుగాఆర్థిక సాయం అందజేశారు.

## ఎంపీ వద్దిరాజు సన్నిహితుడు యాదగిరి కొడుకు
# అశోక్ అకాల మృతి

ప్రజాగొంతుక/ ఇనుగుర్తి /మే/22



తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు అశోక్ అకాల మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఇటీవల అశోక్ అస్వస్థతకు గురికాగా, మెరుగైన చికిత్స కోసం ఎంపీ రవిచంద్ర సికింద్రాబాద్ యశోదా ఆస్పత్రిలో చేర్పించారు.ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితి గురించి ఎంపీ రవిచంద్ర డాక్టర్లు, కుటుంబ సభ్యులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడమే కాక ఆస్పత్రికి పలుమార్లు స్వయంగా వెళ్లి పరామర్శించడం జరిగింది.దురదృష్టవశాత్తు అశోక్ బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు.అశోక్ మృతదేహాన్ని ఎంపీ రవిచంద్ర తమ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తికి తరలించి తన అన్నదమ్ములు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్, వద్దిరాజు వెంకటేశ్వర్లు,వద్దిరాజు మోహన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు తదితర కుటుంబ సభ్యులతో కలిసి మృతదేహంపై పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వద్దిరాజు సోదరులు అశోక్ అంతిమయాత్రలో పాల్గొని,అంతిమ సంస్కారం జరిపించారు.అశోక్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు,బాధాతప్త హృదయంతో తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు, కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని,భరోసానిచ్చారు.అశోక్ అంతిమయాత్రలో బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీవ్ర సంతాపం ప్రకటించారు.




# కుల్కచర్లలో తిరంగా యాత్ర..

పాకిస్తాన్ ఉగ్రధాడిపై భారత సైన్యం విజయదుందుబి మోగించింది.
పరిగి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి మారుతీ కిరణ్ భూనేటి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పార్టీలకు అతీతంగా భారత సైన్యానికి మద్దతుగా పెద్దగెట్ అంబేద్కర్, వివేకానంద ప్రధాన చౌరస్తలో యువత ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో తిరంగా యాత్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిథులుగా పరిగి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి మారుతీ కిరణ్ భూనేటి, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసైనిక సిబ్బందితో పాటు నిరాయుధ పౌరులను కూడా లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న అసమాన యుద్ధానికి క్రమాంకనం చేసిన సైనిక ప్రతిస్పందనగా ఆపరేషన్ సిందూర్ ఉద్భవించిందని అన్నారు.2025 ఏప్రిల్‌లో పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి ఈ మార్పుకు భయంకరమైన గుర్తుగా పనిచేసిందని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్, జానకిరామ్,మహిపాల్,బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, ఆంజినేయులు,హన్మంత్,మరియు పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు,యువత,తదితరులు పాల్గొన్నారు.






## హనుమాన్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్తిరుమలాయపాలెం మండలంలోని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.తిరుమలాయపాలెం మండలంలో చంద్రు తండా గ్రామానికి చెందిన బానోత్ కృష్ణ సోదరుడు జయందర్ మరియు లక్ష్మి కీర్తి లు ఇటీవల వివాహం చేసుకుగా, వారి నివాసంలో కలిసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. పైనంపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అనంతరం, దుస్సా రవి,విజయ కుమార్తె,కుమారుడికి నిర్వహించిన నూతన పట్టువస్త్రాల అలంకరణ వేడుకలో పాల్గొని, చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏలూవారిగూడెం గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను-నాగమ్మ దంపతుల కుమార్తె, శ్రీలత మరియు సతీష్‌ల వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే తాళ్ళచెరువు గ్రామానికి చెందిన జోగుపర్తి ప్రసాద్ మృతి చెందాగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు బానోత్ రవి (ఆర్మీ రవి) మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, సంకీర్తరెడ్డి, మాజీ సర్పంచ్ మంచా నాయక్, గ్రామ శాక అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, బొల్లికొండ రమేష్, షేక్ చందు తదితరులు పాల్గొన్నారు,

# మూడవ రోజు టీచర్ ట్రైనింగ్ విజయవంతం

గండీడ్ మే 22 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ఐదు రోజుల టీచర్స్ ట్రైనింగ్ లో భాగంగా మూడవ రోజు తెలుగు సబ్జెక్టు లో ఎఫ్ ఎల్ ఎన్ బోధన పద్ధతులు పునఃశ్చరణ ధ్వని అక్షర గుర్తింపు లేఖనం పఠనం ప్రాథమిక దశలో విద్యార్థులకు ఎలా బోధించాలి అని అనేక అంశాలపై ఆర్పీలు బోధించడం జరిగింది పిల్లలకు అక్షరాలు పదాలు గుర్తించడం చదవడంలో ఇబ్బంది పడుతున్నారు వాటిని అధిగమించేందుకు వారి స్థాయికి దిగి ఆటపాట మాటలతో బోధన జరపాలి విన్న అంశాలను అర్థం చేసుకోవడం తెలిసినా చూసిన చదివినా అంశాల గురించి క్రమ పద్ధతిలో ఆత్మవిశ్వాసంతో నేర్చుకోవాలి ధ్వని గుర్తింపు అక్షర గుర్తింపు సక్రమంగా జరిగితే విద్యార్థులు సులభంగా చదువుతారు అని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్దన్, ఆర్పీలు మహిపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి,డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, కుర్మయ్య దయనంద్ శ్రీనివాస్ రవీందర్ మరియు పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టి. ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,టి.జి.యు.ఎస్ మండల అధ్యక్షులు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతు సంఘ జిల్లా మహాసభలు
## జయప్రదం కై మోటార్ సైకిల్ ర్యాలీ



ప్రజా గొంతుక మే 22 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధిదమ్మపేట: ఈ నెల 24 25 తేదీలలో దమ్మపేటలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని గోపాలపురం గ్రామం నుంచి గండుగులపల్లి,నాగుపల్లి,పట్వారి గూడెం,పార్కుల గండి,నాచారం,ముష్టిబండ, మందలపల్లి మీదుగా దమ్మపేట వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐయంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ.జిల్లాలో రైతాంగ సమస్యల మీద ఎన్నో రాజులేని పోరాటాలు నిర్వహించడం జరిగిందని కల్తీ విత్తనాలు ఎరువులను నివారించాలని మార్కెట్ సౌకర్ కల్పించాలని గిట్టుబాటు ధరల కోసం పార్లమెంటులో చట్టం చేయాలని కేంద్రం తెచ్చిన మూడు రైతు వ్యతిరేకణాల చట్టాలను రద్దు చేయాలని భారతి విద్యుత్ సౌండబిలను ఉపసంహరించుకోవాలని దేశ రాజధాని అయిన ఢిల్లీలో జరిగిన రైతాంగ ఉద్యమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్గొంన్నది అని,ఈ మహ సభ ల సందర్భంగా ఈ నెల 24న సాయంత్రం 5 గంటలకు జయలక్ష్మి సినిమా ధియేటర్ నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి సంతపాకల స్థలం లో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందని,ఈ సభ కు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం,పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూకలకుంట రవి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు అమర్లపూడి రాము,అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు బుర్ర వెంకన్న,కల్లూరి కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుంది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుర్శం ముత్యాలరరావు,పండురీ వీరబాబు,చాప ముత్యాల రావు,లెతమ రాముడు,కుంజ కాంతారావు,తెల్లం నాగేష్,బండి ఆదినారాయణ,కేసరి వెంకటేష్,కాక వెంకటేష్,గంగాధర నాగమణి,ముక్తేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆకుల ఇంద్రసేనారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు పాల్గొన్నారు హనుమాన్ జయంతి సందర్భంగా లక్కారం గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.స్వామి వారి పూజ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ వారు నిర్వహించడం జరిగినది .ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు మును కుంట్ల మల్లేషం గౌడ్,ఉపాధ్యక్షులు కానుగు శేఖర్, పాశం రఘుపతి,మన్నెము శంకర్,సుమన్, కొయ్యడసైదులు,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,దుబ్బాక ఆకాష్ రెడ్డి దేవాలయ కమిటీ,భక్తులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రి పార్కు కి తరలించిన జింక మృతి

చౌడాపూర్ మండల కేంద్రంలో పశువైద్యశాలలో జింక పోస్టుమార్టం



ప్రజా గొంతుక,చౌడాపూర్చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో బుధవారం రోజున జనావాసాల్లోకి వచ్చిన ఓ జింక ప్రాహారికి ఏర్పాటు చేసిన గేటు లో తల ఇరుక్కుపోయింది.ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు అడవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు ఘటన స్థలానికి చేరుకొని గేటుకున్న ఇనుప చువ్వాలను తొలగించి జింకను బయటికి తీసి దానికి ప్రథమ చికిత్సను అందించి తర్వాత మహబూబ్నగర్ పిల్లలమర్రి పార్కుకు తరలించడం జరిగింది.గేటులో చిక్కుకుపోయిన జింక మెడ భాగంలో ప్రమాదం మరియు రెస్పిరేటరీ షాక్, వాళ్ళ గాయపడిన జింక గురువారం రోజున మరణించడం జరిగింది.మహబూబ్ నగర్ లోని పిల్లలమర్రి లో మరణించిన జింకను చౌడాపూర్ మండల కేంద్రంలో పశు వైద్యులు హతి రామ్ పోస్టుమర్ధన్ నిర్వహించి జింక రెస్పిరేటరీ షాక్,మెడ భాగంలో ప్రమాదం వాళ్ళ మరణించినట్లు ధ్రువీకరించారు.



# పాత్రికేయుల సమస్యలపై సమిష్టి పోరు

జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి /జగిత్యాల మే 22 :రాష్ట్రంలోని జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాత్రికేయుల సమస్యల పై సమిష్టి పోరాటానికి సన్నద్ధం కావాలని ఆయనపిలుపునిచ్చారు. జర్నలిస్టులు ఎవరికీ భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గురువారం జగిత్యాలలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నేతల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా గ్రామీణ విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఇంత వరకు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. జర్నలిస్టులంతా ఏకమై రాబోయే రోజుల్లో సమస్యలపై బలమైన పోరాటం చేయడానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. అలాంటి సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్న,పెద్ద పత్రికల జర్నలిస్టులు, యువ జర్నలిస్టులు, ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మాసాల్లో అన్ని జిల్లా మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, వేములవాడ అధ్యక్షుడు తొగరి కరుణాకర్, జగిత్యాల జిల్లా సంయుక్త కార్యదర్శులు రేణిగుంట శ్రీనివాస్, రాగం రమేష్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా మహాసభ నిర్వహణకు ఐదుగురు సభ్యులతో సన్నాహక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ద్యావర సంజీవ రాజు(సూర్య), ఎ. కిషన్ రెడ్డి(ప్రజాపక్షం), ఆర్.శ్రీనివాస్(మనం), రాగం రమేష్(నేటి కేసరి), ఎ.లింగారెడ్డి(పృధ్వీ న్యూస్)సభ్యులుగా ఉన్నారు.

# జనవాసంలో ప్రమాదకరంగా 11 కెవి కరెంటు లైన్


## పలుమార్లు విద్యుత్తు అధికారులకు మొరపెట్టుకున్న కనికరించిన వైనం

# విద్యుత్ ప్రమాదంలో ఒకరు మృతి






ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,గోపాల్ నగర్ గ్రామంలో11 కెవి విద్యుత్ ప్రమాదంలో ముషీరాబాద్ కు చెందిన ఎండి అసాద్ మృతి చెందాడు. ఇంటి పైన ట్యాంక్ లో నీళ్లు ఉన్నాయా లేవా అని చూడడానికి వెళ్లి విద్యుత్ కరెంటు వైర్లు తాకి అతను



NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED

Estimate of Expenses - Advisory Memo



అక్కడికక్కడే చనిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనమ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం కు తరలించారు. 11 కెవి విద్యుత్తు లైను ప్రమాదకరంగా ఉందని గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు గోపాల్ నగర్ గ్రామ నిరుపేద ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడు లేకపోయాడు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేకు ఎన్నో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది నేడు ప్రజా పాలన కూడా దరఖాస్తులు ఇవ్వగా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ విద్యుత్తు లైను తొలగించాలి అంటే మూడు లక్షల 22 వేల రూపాయలు డబ్బులు ఖర్చు అవుతుందని గతంలో ఇష్టమేంట్ స్టేట్మెంట్ విద్యుత్ అధికారులు ఇచ్చారు. అంత డబ్బులను ఇచ్చుకునే పరిస్థితిలో ఇక్కడి కాలనీవాసులు లేరు. అంత డబ్బు కట్టలేక కరెంటుతో భయపడుతూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్పందించి ఇట్టి ప్రమాదకరమైన విద్యుత్తు లైను ఇక్కడి నుంచి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.



## మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షునిగా కరుణాకర్ నియామకం

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 22 (ప్రజాగొంతుక) : జాతీయ మానవ హక్కుల కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బురుజుకింది కరుణాకర్ నియమితులయ్యారు. కమిటీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ యాసీన్, రాష్ట్ర కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన జాతీయ కమిటీ నమ్మకాన్ని మమ్ము చేయకుండా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి మహిపాల్ , రాష్ట్ర కో కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా చైర్మన్ వినయ్ పవర్, విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, రాజు, నరసింహాలు పాల్గొన్నారు.



## కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీను

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట,కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని గురు వారం వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ స్థానాచార్యులు కపిందర్, ఉప ప్రధానార్చకులు చిరంజీవి, జితేందర్, ఆలయ సూపర్డెంట్లు సునీల్, హరి హర నాథ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 22 (ప్రజాగొంతుక) : హనుమన్ జయంతి సందర్భంగా గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో గల శ్రీ హనుమాన్ దేవాలయం జయప్రకాశ్ నగర్,మాదాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,సాంబశివరావు,బృందరావు,అంకరావు, సత్యం,రామకృష్ణ,వెంకటేష్,రవి ,అప్పలరాజు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి కంచంలో "సన్న బియ్యం" బువ్వ



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 22 (ప్రజాగొంతుక) : రాష్ట్రంలోని ప్రతి నిరుపేద సన్నబియ్యంతో అన్నం తినాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్ డివిజన్ వేముకుంట బస్తీలో సన్నబియ్యం లబ్దిదారులు బి సునీత సుందర్ ఇంటికి రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్, జై బాపు జై భీమ్ జై సంవిధన్ అబ్జర్వర్ రమేష్ గుప్త, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్లా సంజీవ్ రెడ్డి, శేరిలింగంపల్లి మైనార్టీ చైర్మన్ అజీం, మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డి నియోజకవర్గ నాయకులు మహిపాల్ యాదవ్, మిరియాల రాఘవరావు,వీరేందర్ గౌడ్, కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటి వెంకట్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, బాప్పుక్ యాదగిరి, మారేలా శ్రీనివాస్, జహంగీర్, డిసిసి ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, సురేష్ గౌడ్, రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, విక్రమ్, పట్వారీ శశిధర్, యలమంచి ఉదయ్ కిరణ్, జావీద్, గౌస్, రామచందర్, కిట్టు, సంగమేష్, మునాఫ్ ఖాన్, రాము, రెహమాన్, అయాజ్ ఖాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరిగౌడ్, నితిన్ గౌడ్, నరేందర్ ముదిరాజ్, దుర్గేష్, ప్రవీణ్, నందు, దిలీప్, నర్సింగ్ రావు, సుస్మిత, శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి.చంద్రిక, బ్లాక్ ప్రెసిడెంట్లు భాగ్యలక్ష్మి, శ్రీదేవి, పార్వతి, లక్ష్మి, జయ, సుస్మిత, కవిత, శాంత, లలిత, దివ్య,అరుణ యాదవ్, కృష్ణ కుమారి, కృష్ణ వేణి,లక్ష్మి దేవి, మేరీ, లోకేశ్వరి, నాగలక్ష్మి, యోగేశ్వరి, లోకేశ్వరి, గలక్ష్మి, యోగేశ్వరిరెడ్డి, అనిత, పార్వతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అందరి భవిష్యత్తు కోసం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్..




శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 22 (ప్రజాగొంతుక) : మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి దేశ వ్యాప్తంగా జై-బాపు జై-భీమ్ జై-సంవిధాన్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్ట్ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చందనగర్ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్, రంగారెడ్డి జిల్లా మహిళ డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి భీమ్ భరత్, జై బాపు జై భీమ్ జై సంవిధన్ అబ్జర్వర్ రమేష్ గుప్త గారు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కలిసి పాల్గొన్నారు. రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి, డైరీ కార్పొరేషన్ చైర్మన్గు ట్ట అమిత్ రెడ్డి నేతృత్వంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గురువారం ఘనంగా ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, శేరిలింగంపల్లి మైనారిటీ చైర్మన్ అజీమ్, మాజీ కౌన్సిలర్ రఘుపతి రెడ్డి, రవీందర్ రావు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, మహిపల్ యాదవ్, మిరియాల రాఘవ రావు, లక్ష్మీనారాయణ గౌడ్, వీరేందర్ గౌడ్, కట్ట శేఖర్ రెడ్డి, విరేశం గౌడ్, ఉరిటీ వెంకట్ రావు, డివిజన్ అధ్యక్షులు అలీ, బాప్పుక యాదగిరి, మారేలా శ్రీనివాస్, డిసిసి నాయకులు ఉపాధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, సురేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్, ఏకాంత్ గౌడ్,విక్రమ్,పట్వారీ శశిధర్,కార్తిక్ గౌడ్, గఫుర్, యాలమంచి ఉదయ్ కిరణ్, జవీద్, గౌస్, సత్య రెడ్డి, భరత్, రామచందర్, కిట్టు, నందు, గోపాల్ గౌడ్, సంగమేష్, మునఫ్ ఖాన్,రాము,రెహ్మాన్,ఆయాజ్ ఖాన్,యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌడ్,నితిన్ గౌడ్, నరేందర్ ముదిరాజ్,దుర్గేష్,సాయి కిషోర్,ప్రవీణ్,నందు,దిలీప్,నర్సింగ్ రావు,సుస్మిత,రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపదక్షురాలు శ్రీమతి కల్పన ఏకాంత్ గౌడ్,శేరిలింగంపల్లి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి చంద్రిక,బ్లాక్అధ్యక్షులుభాగ్యలక్ష్మి,శ్రీదేవి,పార్వతి,లక్ష్మి,,జయ,సుస్మిత,కవిత,శాంత,లలిత,దివ్య, అరుణ యాదవ్,కృష్ణ కుమారి,కృష్ణ వేణి, లక్ష్మి దేవి,మేరీ,లోకేశ్వరి, నాగలక్ష్మి,యోగేశ్వరి,లీల, జాబినా,సారా ఖాన్,తన్వీర్ బేగం,శ్రీజ రెడ్డి,అనిత,పార్వతి,కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



ప్రజా గొంతుక /మల్యాల ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొండగట్టు ఆంజనేయ స్వామివారిని దర్శనం చేసుకొని అనంతరం ఆలయ పరిసరాలను ఏర్పాట్లను పర్యవేక్షించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం. పెద్ద హనుమాన్ జయంతి సదర్భంగా సర్గీయ పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే . ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, రాజనర్సింగరావు, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, కోరేపు వెంకటేష్, కంటే అరుణ్, కిషన్ రెడ్డి, కటకం వినయ్, కొట్టేపల్లి బాబు, చిరుత మారుతి, తదితరులు పాల్గొన్నారు.

